www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

దిన పత్రిక

సంపుటి:02 సంచిక:44, సోమవారం, 04.12.2023

## ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా



### ఆమోదించిన గవర్నర్ తమిళిసై

విశాలభారతి స్టేట్ బ్యూరో: తెలంగాణ ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ ఓటమి చవిచూసింది. ఈనేపథ్యంలో కేసీఆర్ తన రాజీనామా లేఖను గవర్నర్ తమిళిసా సౌందరరాజన్ కు పంపారు. కేసీఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది. సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నది.



**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ ఘోరంగా ఓడింది. 2018లో నమ్మిన ఫార్ములాతోనే 2023లోనూ బరిలోకి దిగిన కేసీఆర్.. ఈసారి దారుణంగా ఓటమిపాలయ్యారు. టీఆర్ఎస్ పార్టీని బీ-ఆర్ఎస్‌గా మార్చడం ఓటమికి ఓ కారణమైతే.. బీఆర్ఎస్ నేతల వైఖరి ఇందులో ప్రధాన పాత్ర పోషించింది. పోలింగ్ ముందు వరకూ కేసీఆర్ ధీమాగా కనిపించినా.. ఎగ్జాట్ పోల్స్ తేడాగా ఉంటాయని బీరాలు పోయినా చివరకు ప్రజలు గులాబీ పార్టీని తరిమికొట్టారు. తన పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలత, తనపై ఉన్న నమ్మకం మూడోసారి పార్టీని గెలిపిస్తుందనేది కేసీఆర్ చెప్పుకొచ్చిన సీన్ రివర్స్ అయింది. ఊహించని రీతిలో కేసీఆర్ పాలనకు ప్రజలు మంగళం పాడారు. నేతల ఓవరాక్షనే.. ఓడించింది**

# సారుకు బైబై



### 10ఏండ్ల గులాబీ పాలనకు చమరగీతం

- కాంగ్రెస్ పార్టీకి జైకొట్టిన జనం
- హస్తం ప్రభంజనంలో కొట్టుకుపోయిన కారు
- ప్రజాగ్రహానికి గురయిన ఆరుగురు మంత్రులు
- కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించిన ప్రజలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

2018లో కేసీఆర్ ముఖం చూసే ఓటర్లు టీఆర్ఎస్‌ను గెలిపించారు. ఇప్పుడు కూడా తన ముఖం చూసి గెలిపిస్తారని భావించిన కేసీఆర్ సిట్టింగ్‌లకు సీట్లు ఇచ్చినా.. ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకత ఉందని తెలిసినా.. వారికి టికెట్లు ఇచ్చి సాహసం చేసి భారీ మూల్యం చెల్లించుకున్నారు. స్థానికంగా ఎమ్మెల్యేల ఆగడాలు పెచ్చు మీరడం, బీఆర్ఎస్ నేతలు నోటికి వచ్చినట్టు మాట్లాడటం ప్రజలకు నచ్చలేదు. కేసీఆర్ సైతం దురుసుగా ప్రవర్తించినప్పటికీ.. మిగతా నేతల ఓవరాక్షనే గులాబీ పార్టీని పట్టి ముంచింది. తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించే మొగోడు లేదనేది బీఆర్ఎస్ నేతలు తరచుగా చెప్పే మాట. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఓటేయాలంటే.. ఆ పార్టీలో సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించాలని, 100 పక్కా, విజయం మాదే అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. కానీ ఎన్నికలలో ప్రజలు ఘోరంగా అధికార పార్టీ అభ్యర్థులను ఘోరంగా ఓడించి తామేంటో మరోసారి నిరూపించారు.

**టీఆర్ఎస్ వర్సెస్ బీఆర్ఎస్**

ఇవే కాదు.. గత ఏడాది దసరా సమయంలో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చి కేసీఆర్ తప్పు చేశారని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్న టీఆర్ఎస్ పేరు మార్చడం ఆపార్టీకి పెద్ద మైనస్ గా నిలిచింది. టీఆర్ఎస్‌గానే కొనసాగి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తే కేసీఆర్ మరోసారి సీఎం అయ్యేవారని, పాలకుల వైఖరిలో వచ్చిన మార్పు.. ఓటర్లను ఆలోచనలో పడేసిందని వారు అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్పష్టమైన మెజారిటీతో హస్తం పార్టీకి పట్టం కట్టారు.

**కేసీఆర్ ఓటమికి వారే కారణం**

తెలంగాణ వచ్చాక తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని ప్రజలు ఆశించారు. ఉద్యమకారులకు ప్రాధాన్యం లేకుండాపోయి.. డబ్బున్న నయా నాయకులు తెరమీదకొచ్చారు. కేసీఆర్ ఓటమికి ఆయన చుట్టూ కోటరీగా మారిన బీఆర్ఎస్ నేతలు కారణమయ్యారు. అదేసమయంలో 66 లక్షల మందికి రైతుబంధు,40 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామని, అడగకముందే తాము ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అధికార పార్టీ నేతలు చెప్పుకొచ్చినా ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు. రెండు సార్లకే సారు పాలనను ప్రజలు తిరస్కరించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో అధికస్థానాలు వస్తాయని ఆశించిన కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లా ప్రజలు కేసీఆర్ పార్టీని కాదని, కాంగ్రెస్.. బీజేపీ అభ్యర్థులకు మెజారిటీ స్థానాలను అందించారు.

**ఎన్నికల్లో ఆసక్తికర విశేషాలు తెలుసా?**

- అసెంబ్లీకి ఎన్నికైన పిన్న వయస్కులు: రోహిత్ (26), యశస్విని (26), పర్ణికారెడ్డి (30)
- అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నదమ్ములు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి; వివేక్, వినోద్
- అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దంపతులు: ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పద్మావతి
- అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మామా అల్లుళ్లు: మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి






# గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

- నేడే ప్రమాణ స్వీకారోత్సవం?
- బందోబస్తు చేయాలని ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ ఆదేశాలు
- హాజరు కానున్న అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టే ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. సోమవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు సిద్ధంగా ఉన్న 'హస్తం' నేతలు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో గవర్నర్ తమిళిసైని కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. నేడు ఉదయం సీఎల్పీ భేటీలో సీఎం పేరు ఖరారు చేసి సాయంత్రం ప్రమాణస్వీకారం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 9వ తేదీలోగా ప్రమాణ స్వీకారం ఉంటుందని రేవంత్ రెడ్డి ప్రకటించిన కాసేపటి తరువాత కాంగ్రెస్‌లో పరిణామాలు వేగంగా మారిపోయాయి. సోమవారమే ప్రమాణ స్వీకారం చేయాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో గవర్నర్ తమిళి సైని రాజ్ భవన్‌లో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, రాష్ట్ర నేతలు మహేశ్ కుమార్ గౌడ్, మల్లు రవి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం అల్పాహార భేటీ సమయంలో శాసనసభాపక్ష నేతను ఎన్నుకుంటారు. భేటీ తర్వాత సీఎల్పీ నేత పేరు నివేదిస్తామని గవర్నర్‌కు సూచించారు. సోమవారం సాయంత్రం ప్రమాణ స్వీకారానికి సిద్ధంగా ఉండాలని కూడా గవర్నర్‌ను కోరినట్లు తెలుస్తోంది. గెలుపొందిన ఎమ్మెల్యేలను ఆదివారం రాత్రే హైదరాబాద్ రావాలని పార్టీ నుంచి ఆదేశాలు వెళ్లాయి. ఇప్పటికే చాలా మంది ఎమ్మెల్యేలు హైదరాబాద్ చేరుకున్నారు. వీరందరిని గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో మకాం ఏర్పాటు చేశారు. మరోవైపు ప్రమాణ

..మిగతా 2 లో

# ఓటర్ల విలక్షణ తీర్పు.. తప్పిన ఉప ఎన్నిక

- కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్ రెడ్డిలకు చేదు అనుభవం
- ఇద్దరు సీఎంలను కాదని బీజేపీ అభ్యర్థికి అండగా నిలిచిన ప్రజలు
- పోటీ చేసిన రెండు చోట్ల ఈటలకు చేదు అనుభవం

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పును ఇచ్చి గజ్వేల్, కామారెడ్డి, హుజూరాబాద్‌లో ఉప ఎన్నికను తప్పించారు. ఈ మూడు నియోజకవర్గాల నుంచి ముగ్గురు ప్రధాన పార్టీల నేతలు పోటీకి దిగడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక్కొక్కరు రెండు చోట్ల పోటీ పడటంతో ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందోనని అంతా ఎదురు చూశారు. ఒక వ్యక్తి రెండు చోట్ల పోటీ చేసేందుకు

..మిగతా 2 లో





# విజయం అమరవీరులకు అంకితం

- అంబేడ్కర్ ప్రజా భవన్ గా ప్రగతి భవన్
- శ్రీకాంతాచారి ఆత్మ బలిదానానికి ఘనమైన నివాళి
- రాష్ట్రంలో మానవ హక్కులను కాపాడుతాం
- ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీను అమలు చేస్తాం
- ప్రొఫెసర్ కోదండరాం సూచనలు, సలహాలు స్వీకరిస్తాం
- తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



# ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే

## రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం

- ఎన్నికల ఫలితాల సరళి ఒక వేవ్ లా అనిపించడంలేదు
- ఫలితాలు నిరాశకు గురిచేసినా అసంతృప్తి మాత్రం లేదు
- ఓటమి కారణాలపై విశ్లేషించి.. సరిదిద్దుకుంటాము
- ఇకపై సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని కేటీఆర్ వెల్లడి

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ ఎన్నికల్లో ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాజకీయాలన్న తర్వాత గెలుపు ఓటములు సహజం అని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాతా తెలంగాణ భవన్ లో ఆదివారం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ కోసం తమ నేతలు ఎంతో కష్టపడ్డారని, గతం కంటే మంచి మెజారిటీ సాధిస్తామని భావించామని వెల్లడించారు. ఫలితాలు నిరాశకు గురిచేసినా అసంతృప్తి మాత్రం లేదని స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని, మాకు 70 ప్లస్ సీట్లు వస్తాయని మొన్న చెప్పాను కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, అందుకే తానేమీ బాధపడడంలేదని అన్నారు.

**ఓటమి కారణాలపై సమీక్ష చేస్తాం**

రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఒక వేవ్ లా అనిపించడంలేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. హైదరాబాదులో, మెదక్ జిల్లాలో ఫలితాలు దాదాపు బీఆర్ఎస్ కు అనుకూలంగా ఏకపక్షంగా ఉన్నాయన్నారు. కరీంనగర్ జిల్లాలో 40:60 నిష్పత్తిలో ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ పరిస్థితి తమకు కూడా అర్థం కాకుండా ఉందని అన్నారు. ఓటమికి కారణాలు ఇప్పుడే చెప్పలేమని పేర్కొన్నారు. బీఆర్ఎస్

..మిగతా 2 లో

# ఓటర్ల విలక్షణ తీర్పు.. తప్పిన ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

వీలుంటుంది. ఒక వేళ గెలిస్తే ఆ రెండు చోట్లా ఎమ్మెల్యేగా కొనసాగడం కుదరదు. ఏదోక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అందుకే ఓటర్లు తమ బుర్రకు పదును చెప్పి మరీ ఓటేశారని, ఎక్కడా ఉప ఎన్నిక రాకుండా జాగ్రత్త పడ్డారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సీఎం కేసీఆర్ గజ్వేల్‌తోపాటు కామారెడ్డిని ఎంచుకున్నారు. గజ్వేల్ నుంచి గెలుపొందిన ఆయన.. కామారెడ్డిలో రెండోస్థానంలో నిలిచారు. అలాగే ఇక్కడి నుంచి పోటీ చేసిన రేవంత్‌రెడ్డి మూడో స్థానంలో నిలిచినా.. కొడంగల్ నుంచి విజయం సాధించారు. ఈ ఇద్దరూ స్థానికేతరులు కావడంతో ఓటర్లు బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డిని గెలిపించారు. బీజేపీ నుంచి ఈటల రాజేందర్‌ను రెండు చోట్ల పోటీ చేయించింది. ఆయన తన సొంత నియోజకవర్గం హుజూరాబాద్‌తోపాటు గజ్వేల్‌నూ నామినేషన్ వేశారు. హుజురాబాద్ లో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, గజ్వేల్ లో కేసీఆర్ చేతిలో ఓడిపోయారు.

# ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి

నాయకులతో మాట్లాడిన తర్వాత, మా అభ్యర్థుల అనుభవాలు కూడా తెలుసుకుని ఓటమి కారణాలు ఏవన్నది నిర్ణయిస్తామని తెలిపారు.

**అభివృద్ధి చేసినా.. ఓడించారు**

పెద్దపల్లి పార్లమెంటు స్థానం పరిధిలోని చెన్నూరు నియోజకవర్గంలో సోదరుడు బాల్క సుమన్ చేసినంత అభివృద్ధి గతంలో మంత్రులుగా పనిచేసినవాళ్లు కూడా చేయలేదు. కానీ సుమన్ ఓడిపోయారు. మందమర్రిలో కూడా ఇలాంటి ప్రతికూల ఫలితమే వచ్చింది. సింగరేణికి మేం చేసినంత మేలు మరెవ్వరూ చేయలేదు. సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకున్నాం, సింగరేణి కార్మికులకు 32 శాతం బోనస్ ఇచ్చాం. కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన 10 హామీలు నెరవేర్చాం. వారసత్వ ఉద్యోగాలు వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించాం. కానీ ఇవాళ అక్కడ కాంగ్రెస్ పార్టీకి అసాధారణమైన మెజారిటీలు వచ్చాయి. నాకు తెలిసి అంత మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ వాళ్లు కూడా ఊహించి ఉండరు.

**కాంగ్రెస్ పార్టీకి అభినందనలు**

ఎన్నికల్లో తమ ఓటమికి ఇప్పటికిప్పుడు కారణాలు చెప్పలేనని, కానీ భిన్నమైన అంశాలు మా ఓటమికి దారి తీసి ఉంటాయని భావిస్తున్నట్లు కేటీఆర్ వివరించారు. ఎన్నికల్లో 64 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ఇకపై సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని కేటీఆర్ వెల్లడించారు. 39 స్థానాల్లో గెలిచేందుకు తమ నేతలు ఎంతో శ్రమించారని, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

# గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

మొదటిపేజీ తరువాయి

స్వీకారోత్సవానికి పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నగరంలోని ముగ్గురు కమిషనర్లకు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ ఆదేశాలు జారీ చేశారు. అలాగే రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి పార్టీ పెద్దలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే ఈ విషయంపై ఎక్కడా అధికారిక ప్రకటన రాలేదు. రేపు ఉదయం కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం ఉంటుందని మాత్రమే డీకే శివకుమార్ తెలిపారు. ప్రమాణ స్వీకారం ఎప్పుడనే విషయంలో మాత్రం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. తెలంగాణలో 119 శాసనసభ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 64 స్థానాల్లో గెలుపొంది, ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. బీజేపీ మాత్రం గత ఎన్నికల కంటే అధికంగా సీట్లు సంపాదించి 8 సీట్లతో మూడో స్థానాన్నికైవసం చేసుకుంది. ఎంఐఎం పార్టీ గత ఎన్నికల్లాగే తమ పూర్తి ప్రాబల్యాన్ని చూపి తమవైన 7 నియోజకవర్గాలలో పతంగి జెండాను ఎగురవేసింది.

# విజయం అమరవీరులకు అంకితం

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో గెలిచి జయభేరి మోగించింది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హైదరాబాద్ గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, మాణిక్ రావ్ ఠాక్రేలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 2009లో డిసెంబరు 3న శ్రీకాంతాచారి అమరుడయ్యాడు. నేడు తెలంగాణ ప్రజలు విలక్షణమైన తీర్పుతో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా, శ్రీకాంతాచారి ఆత్మ బలిదానానికి ఘనమైన నివాళి ఇచ్చారు. మలి తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారికి కాంగ్రెస్ పార్టీ తరఫున కూడా నివాళులు అర్పిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపించి, సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపే అవకాశాన్ని రాష్ట్ర కాంగ్రెస నాయకత్వానికి ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

**ఐక్యంగా విజయం సాధించాం**

ప్రజలు తమ ఆకాంక్షలు నెరవేర్చుకునే దిశగా తమ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బాధ్యతను గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్ర ద్వారా మాలో స్ఫూర్తిని నింపారు. మాలో విశ్వాసాన్ని కలిగించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు తెలంగాణతో ఉన్నది రాజకీయ అనుబంధం కాదు... కుటుంబ పరమైన అనుబంధం. రాహుల్ గాంధీ మద్దతుతో తాను, సీఎల్పీ భట్టి విక్రమార్క, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ రెడ్డి, మధుయాష్కీ వంటి నేతలందరం కలిసి ఐక్యంగా ఇవాళ ఈ విజయం సాధించాం. సీపీఐ నేతలు చాడ వెంకట్ రెడ్డి, అజీజ్ పాషా వంటి నేతలు కూడా సహకారం అందించారని పేర్కొన్నారు.

**మానవ హక్కులను కాపాడుతాం**

ఈ విజయాన్ని తెలంగాణ అమరులకు అంకితం చేస్తున్నాం. తెలంగాణ అమరుల ఆకాంక్షలను అమలు చేయడానికి, తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, తెలంగాణలోని పేదలను ఆదుకోవడానికి, తెలంగాణను అభివృద్ధి చేయడానికి ఈ విజయమే నాంది. రాష్ట్రంలో మానవ హక్కులను కాపాడుతాం. ఇవాళ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అభినందించారు. వారి ప్రకటనను స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమానికి అన్ని పార్టీలకు ఆహ్వానం పలుకుతాం.

**మాటను నిలుపుకుంటాం**

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలే కాకుండా, రాహుల్ గాంధీ చట్టబద్ధత కల్పిస్తామన్న మిగతా అంశాలపైనా ఆయన మాటను నిలుపుకుంటాం. మా సహజ మిత్రులు, ఎన్నికల్లో మాతో కలిసి పోటీ చేసిన సీపీఐతో పాటు, ఎన్నికల్లో పోటీ చేయని సీపీఎంను కూడా పరిగణనలోకి తీసుకుంటాం. సంపూర్ణ సహకారం అందించిన తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సూచనలు, సలహాలు స్వీకరిస్తాం. ప్రభుత్వంలో వాళ్ల ఆలోచనలు కూడా తీసుకుని ముందుకు వెళతాం. ఏదేమైనా బీఆర్ఎస్ పార్టీకి నాది ఒక సూచన. ప్రజలు ఒక స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పాలక పక్షం ఎవరు, ప్రతిపక్షం ఎవరు... ప్రతిపక్షంలో కూడా మిగతా పార్టీల పాత్రను ప్రజలు నిర్ణయించారు. ప్రజల ఆదేశాన్ని ఒక సందేశంగా తీసుకుని మేం ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.

**సామాన్యుడికి అండగా నిలుస్తం**

ఈసారి గతంలో జరిగినట్టుగా ఉండదు... సచివాలయ గేట్లు సామాన్యుడికి కూడా తెరుచుకుని ఉంటాయి. ప్రగతి భవన్ ఇకపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ గా మారుతుంది. ఇక నుంచి అది ప్రగతి భవన్ కాదు... ప్రజా భవన్... అది ప్రజల ఆస్తి. దాన్ని ప్రజల కోసమే వినియోగిస్తాం. 2004 నుంచి 2104 వరకు దేశంలో కాంగ్రెస్ ఎలాంటి స్ఫూర్తిదాయక పాలన ఇచ్చిందో, అదే ప్రేరణతో తెలంగాణలోనూ పరిపాలిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఓడిన ప్రజలతోనే ఉంటా

- కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు
- ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఎన్నికలలో గెలుపోటములు సహజమని,ప్రజాతీర్పును గౌరవిస్తామని,కాంగ్రెస్ పార్టీ,తన పై నమ్మకం ఉంచి లక్ష 9 వేల 9 వందల 30 ఓట్లు వేసి నన్ను కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తన వెంట నడిచిన నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలని తెలిపారు.భవిష్యత్తులోనూ శేరిలింగంపల్లి ప్రజాలతోనే ఉంటామని ప్రజల కోసమే వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా పని చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ అందించి, ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మునుముందు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

# జయహో యశస్వినీ రెడ్డి!

## 47,102 ఓట్లతో భారీ విజయాన్ని అందించిన ప్రజలు



- 'ఎర్రబెల్లి' ని పాలకుర్తి నుంచి తరిమికొట్టిన పోరు బిడ్డలు
- గడీల పాలనకు శుభం కార్డు వేసిన పౌరుషాల వీరులు
- యశస్వినీ రెడ్డిని గుండెలకు హత్తుకున్న జనాలు
- ఫలించిన అత్త ఝాన్సీరెడ్డి మొక్కవోని దీక్షా దక్షత

**పాలకుర్తి, విశాలభారతి:**

పోరాటాల పురిటిగడ్డ అని పాలకుర్తి ప్రాంతం మరోసారి నిరూపించింది. తనకు ఎదురే లేదు.. తనను ఓడించేవారే లేరు అని విర్రవీగిన ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు ఓటుతో గట్టి సమాధానం చెప్పారు. అధికార గర్వం తలకెక్కిన మంత్రికి దిమ్మదిరిగే తీర్పునిచ్చారు పాలకుర్తి ప్రజలు. గఢీల పాలనను అంతం చేస్తూ ప్రజాస్వామిక పాలనకు పట్టం కట్టారు. లేడీ సింగం యశస్విని రెడ్డికి 31 వేల మెజారిటీతో భారీ విజయాన్ని కట్టబెట్టి గుండెలకు హత్తకున్నారు. ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డిలను ఆదరించి అధికారం కట్టబెట్టారు.

**ఎర్రబెల్లి ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా..**

ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాలకుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఇక్కడికి వచ్చారు. కానీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారం బలంతో ఝాన్సీరెడ్డిని అనేక ఇబ్బందులకు గురి చేశారు. పౌరసత్వం పేరుతో ఆమెకు టికెట్ రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ ప్రజల అభివృద్ధి కోసమే తపించే ఝాన్సీరెడ్డి తనకు టికెట్ రాకపోవడంతో ఆమె కోడలు యశస్విని రెడ్డిని పాలకుర్తి బరిలో నిలిపింది. అయితే యశస్విని రెడ్డికి రెండు చోట్ల ఓటు హక్కు ఉందని, అసలు ఆమె ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హురాలు అంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అసత్య ప్రచారం చేయించారు. ఝాన్సీరెడ్డి కుటుంబం అమెరికా నుంచి వచ్చిందని, స్థానికంగా ఉండరంటూ ఎన్నో మాటలు చెప్పారు. పాలకుర్తి నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి భార్య పోటీ చేయనుందని అనేక కట్టు కథలు రాయించారు. అట్లాంటి వ్యక్తిని గెలిపిస్తే ప్రజలను ఒంటరి చేసి అమెరికా వెళ్లిపోతారంటూ పాలకుర్తి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. రేపు ఎన్నికలు అనగా పోలీసులను పంపి పౌరసత్వం పేరుతో ఝాన్సీరెడ్డి, ఆమె భర్త రాజేందర్ రెడ్డిలను తొర్రూరు నుంచి వెళ్లిపోవాలంటూ ఇబ్బందులకు గురి చేశారు. కానీ చైతన్యవంతమైన పాలకుర్తి ప్రజలు వీటన్నింటిని చాలా నిశితంగా పరిశీలించారు. ఓటుతో ఎర్రబెల్లి దయాకర్ రావుకు తగిన బుద్ధి చెప్పారు. యశస్విని రెడ్డిని భారీగా గెలిపించి తమ ప్రేమను చాటుకున్నారు.

**ఫలించిన ఝాన్సీరెడ్డి వ్యూహాలు**

పౌరసత్వం వల్ల తనకు టికెట్ రాలేదని ఝాన్సీరెడ్డి ఏమాత్రం బెధపడలేదు. మంత్రి ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా ఏమాత్రం భయపడలేదు. తన స్థానంలో తన కోడలు యశస్విని రెడ్డిని ఝాన్సీరెడ్డి పాలకుర్తిలో పోటీకి దింపారు. ప్రారంభంలో ఝాన్సీరెడ్డి నిర్ణయంతో చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎర్రబెల్లితో యశస్విని రెడ్డి గెలవడం సాధ్యం కాదని పెదవి విరిచారు. కానీ విజయాన్ని ముందే ఊహించిన ఝాన్సీరెడ్డి ఎవరెన్ని చెప్పినా పట్టించుకోలేదు. కోడలు యశస్విని రెడ్డిని మంత్రి ఎర్రబెల్లిపై పోటీకి నిలిపారు. నామినేషన్ వేసిన దగ్గరి నుంచి గెలుపు వరకు అన్ని తానై వ్యవహరించారు. యశస్విని రెడ్డిన ఓ కోడలులా కాకుండా కన్నబిడ్డలా భావించి ఆమె గెలుపు కోసం నిరంతనం శ్రమించారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా భయపడకుండా వ్యూహ ప్రతివ్యూహాలు పన్ని రాజకీయ క్రీడలో విజయం సాధించారు. కోడలను భారీ మెజారిటీతో గెలిపించి పాలకుర్తి ప్రజలకు ఆశాదీపంగా నిలిచారు.

**26 ఏండ్ల యువతి చేతిలో ఎర్రబెల్లి చిత్తు**

26 ఏళ్ల వయసున్నప్పుడు ఎర్రబెల్లి దయాకర్ రావు తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. ముప్పై ఏళ్ల పాటు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుస్తూ తనకు ఎదురే లేదు అన్నట్లు వ్యవహరించారు. తనను ఓడించేవారే లేరంటూ విర్రవీగారు. తన రాజకీయానికి అడ్డు వచ్చిన ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డికి ఏమాత్రం రాజకీయ అనుభవం లేదని, తన అనుభవం ముందు వాళ్లు పసికూనలు అని ఎర్రబెల్లి భావించారు. కానీ చివరికి 26 ఏళ్ల యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయి ఎర్రబెల్లి దయాకర్ రావు దాదాపు రాజకీయాల నుంచి నిశ్క్రమించారు. పాలకుర్తి పోరుగడ్డ తిరుగుబాటు ముందు ఎర్రబెల్లి తలవంచక తప్పలేదు. ఎంతటివాడికైనా అధికార గర్వంతో కళ్లు నెత్తికెక్కితే ప్రజల చేతిలో పరాభవం తప్పదని ఎర్రబెల్లి తన ఓటమితో నిరూపించారు.











# షాద్ నగర్ లో బిఆర్ఎస్ ఎగ్జిట్...కాంగ్రెస్ ఇన్

- గెలుపు రుచిచూసిన వీర్లపల్లి శంకర్.
- అంబరానంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.
- కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన అందరికి పాదాభివందనం.
- ఎన్నికలలో విజయం అనంతరం వీర్లపల్లి శంకర్.

**షాద్ నగర్,విశాలభారతి:** నవంబర్ 30న రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి.ఈ ఫలితాలలో షాద్ నగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన వీర్లపల్లి శంకర్ తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ పై గెలిచి అంజయ్య హ్యాట్రిక్ ఆశలకు గండికొట్టాడు.మరోసారి షాద్‌నగర్ అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని రుజువు చేసాడు. తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యాక రెండుసార్లు ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ మూడోసారి మాత్రం బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో మట్టి కరిపించింది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.శంకరయ్య అలియాస్ వీర్లపల్లి శంకర్ శాసనసభ్యుడిగా గెలుపొందడం ద్వారా ఎమ్మెల్యే గెలుపు రుచిచూసాడు.వీర్లపల్లి శంకర్ నియోజక వర్గంలో కార్యకర్తలతో పాటు కలిసి కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి చాలా శ్రమించారు. దీంతో అనుహ్యంగా ఎమ్మెల్యే పదవి ఆయనను వరించింది. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తారని ఆశలు పెట్టుకున్న గులాబీ శ్రేణులు ఆయన ఓటమితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**ప్రతాప్ రెడ్డి రాక కలిసొచ్చింది**

వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ఈ ఎన్నికల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చింది. వీర్లపల్లి శంకర్ స్పీడుకు ప్రతాప్ రెడ్డి ఆలోచన తోడైంది.ఇక ఆయన చేరికతోనే బిఆర్ఎస్ పార్టీకి భారీగా గండి కొడుతూ కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, ఫరూక్ నగర్ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ తదితరుల చేరికలతో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంది. అనేక గ్రామాల్లో సర్పంచులు భారీ మెజార్టీలో కాంగ్రెస్ పార్టీలో చేరడం గ్రామాలకు గ్రామాలే ఏకపక్షం కావడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అవకాశం లభించింది. ఆయా పార్టీలకు తగ్గట్టుగా వీర్లపల్లి శంకర్, ప్రతాప్ రెడ్డి తదితరులు రచించిన ఎన్నికల ప్రణాళిక కూడా సత్ఫలితాన్ని ఇచ్చింది.




**గెలుపుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు.**

తన గెలుపుకు సహకరించిన ప్రతిఒక్కరికి,కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన అందరికి పాదాభివందనాలని వీర్లపల్లి శంకర్ తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ముకానీయనని అందరికి అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.**

రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలతో పాటు షాద్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపొందటంతో కాంగ్రెస్ శ్రేణులు షాద్ నగర్ పట్టణంలో, నియోజకవర్గంలోని గ్రామాలలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ప్రజలు పట్టం కట్టారన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# తెలంగాణ విజేతలు వీరే

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో బీఆర్ఎస్ చెప్పకోదగ్గ సంఖ్యలో సీట్లు గెలవగా.. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ గణనీయమైన సంఖ్యలో సీట్లు గెలుచుకుంది. ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి గెలిచారో చూద్దాం..

| | | | |
|---|---|---|---|
| 1 | సిర్పూర్ | పాల్వాయి హరీష్ బాబు | బీజేపీ |
| 2 | చెన్నూరు | గడ్డం వివేకానంద్ | కాంగ్రెస్ |
| 3 | బెల్లంపల్లి | గడ్డం వినోద్ | కాంగ్రెస్ |
| 4 | మంచిర్యాల | కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు | కాంగ్రెస్ |
| 5 | ఆసిఫాబాద్ | కోవా లక్ష్మి | బీఆర్ఎస్ |
| 6 | ఖానాపూర్ | వెడ్మ భొజ్జు | కాంగ్రెస్ |
| 7 | ఆదిలాబాద్ | పాయల్ శంకర్ | బీజేపీ |
| 8 | బోథ్ | అనిల్ జాదవ్ | బీఆర్ఎస్ |
| 9 | నిర్మల్ | మహేశ్వర్ రెడ్డి | బీజేపీ |
| 10 | ముథోల్ | రామారావు పవార్ | బీజేపీ |
| 11 | ఆర్మూర్ | పైడి రాజశేఖర్ రెడ్డి | బీజేపీ |
| 12 | బోధన్ | పి.సుదర్శన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 13 | జుక్కల్ | తోట లక్ష్మీకాంతరావు | కాంగ్రెస్ |
| 14 | బాన్సువాడ | పోచారం శ్రీనివాస రెడ్డి | బీఆర్ఎస్ |
| 15 | ఎల్లారెడ్డి | కె. మదన్ మోహన్ రావు | కాంగ్రెస్ |
| 16 | కామారెడ్డి | వెంకట రమణా రెడ్డి | బీజేపీ |
| 17 | నిజామాబాద్ అర్బన్ | సూర్యనారాయణ | బీజేపీ |
| 18 | నిజామాబాద్ రూరల్ | రేకులపల్లి భూపతి రెడ్డి | కాంగ్రెస్ |
| 19 | బాల్కొండ | వేముల ప్రశాంత్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 20 | కోరట్ల | కల్వకుంట్ల సంజయ్ | బీఆర్ఎస్ |
| 21 | జగిత్యాల | డాక్టర్ సంజయ్ | బీఆర్ఎస్ |
| 22 | ధర్మపురి | అడ్లూరి లక్ష్మణ్ కుమార్ | కాంగ్రెస్ |
| 23 | రామగుండం | మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ | కాంగ్రెస్ |
| 24 | మంథని | దుద్దిళ్ల శ్రీధర్ బాబు | కాంగ్రెస్ |
| 25 | పెద్దపల్లి | చింతకుంట్ల వినయ రమణ రావు | కాంగ్రెస్ |
| 26 | కరీంనగర్ | గంగుల కమలాకర్ (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 27 | చొప్పదండి | మేడిపల్లి సత్యం | కాంగ్రెస్ |
| 28 | వేములవాడ | ఆది శ్రీనివాస్ | కాంగ్రెస్ |
| 29 | సిరిసిల్ల | కేటీఆర్ | బీఆర్ఎస్ |
| 30 | మానకొండూరు | కె.సత్యనారాయణ | కాంగ్రెస్ |
| 31 | హుజూరాబాద్ | పాడి కౌశిక్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 32 | హుస్నాబాద్ | పొన్నం ప్రభాకర్ | కాంగ్రెస్ |
| 33 | సిద్ధిపేట | హరీశ్ రావు | బీఆర్ఎస్ |
| 34 | మెదక్ | మైనంపల్లి రోహిత్ రావు | కాంగ్రెస్ |
| 35 | నారాయణ్‌ఖేడ్ | పట్లోళ్ల సంజీవ రెడ్డి | కాంగ్రెస్ |
| 36 | ఆందోల్ | దామోదర రాజనర్సింహ | కాంగ్రెస్ |
| 37 | నర్సాపూర్ | సునీత లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ |
| 38 | జహీరాబాద్ | కె.మాణిక్ రావు | బీఆర్ఎస్ |
| 39 | సంగారెడ్డి | చింతా ప్రభాకర్ | బీఆర్ఎస్ |
| 40 | పటాన్‌చెరు | గూడెం మహిపాల్ రెడ్డి (ఆధిక్యం) | బీఆర్ఎస్ |
| 41 | దుబ్బాక | కొత్త ప్రభాకర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 42 | గజ్వేల్ | కేసీఆర్ | బీఆర్ఎస్ |
| 43 | మేడ్చల్ | చామకూర మల్లారెడ్డి | బీఆర్ఎస్ |
| 44 | మల్కాజిగిరి | మర్రి రాజశేఖర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 45 | కుత్బుల్లాపూర్ | కేపీ వివేకానంద్ | బీఆర్ఎస్ |
| 46 | కూకట్‌పల్లి | మాధవరం కృష్ణారావు | బీఆర్ఎస్ |
| 47 | ఉప్పల్ | బండారి లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ |
| 48 | ఇబ్రహీంపట్నం | మల్‌రెడ్డి రంగారెడ్డి (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 49 | ఎల్బీ నగర్ | డి.సుధీర్ రెడ్డి (ఆధిక్యం) | బీఆర్ఎస్ |
| 50 | మహేశ్వరం | సబితా ఇంద్రారెడ్డి | బీఆర్ఎస్ |
| 51 | రాజేంద్రనగర్ | టి.ప్రకాశ్ గౌడ్ (ఆధిక్యం) | బీఆర్ఎస్ |
| 52 | శేరిలింగంపల్లి | అరెకపూడి గాంధీ | బీఆర్ఎస్ |
| 53 | చేవెళ్ల | కాలె యాదయ్య | బీఆర్ఎస్ |
| 54 | పరిగి | తమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 55 | వికారాబాద్ | గడ్డం ప్రసాద్ కుమార్ | కాంగ్రెస్ |
| 56 | తాండూరు | బి.మనోహర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 57 | ముషీరాబాద్ | ముఠా గోపాల్ (ఆధిక్యం) | బీఆర్ఎస్ |
| 58 | మలక్ పేట్ | అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా (ఆధిక్యం) | ఎంఐఎం |
| 59 | అంబర్‌పేట | కాలేరు వెంకటేశ్ | బీఆర్ఎస్ |
| 60 | ఖైరతాబాద్ | దానం నాగేందర్ | బీఆర్ఎస్ |
| 61 | జూబ్లీహిల్స్ | మాగంటి గోపీనాథ్ | బీఆర్ఎస్ |
| 62 | సనత్‌నగర్ | తలసాని శ్రీనివాస్ యాదవ్ | బీఆర్ఎస్ |
| 63 | నాంపల్లి | మహ్మద్ మజీద్ హుస్సేన్ | ఎంఐఎం |
| 64 | కార్వాన్ | కౌసర్ మోహియుద్దీన్ (ఆధిక్యం) | ఎంఐఎం |
| 65 | గోషా మహల్ | రాజాసింగ్ | బీజేపీ |
| 66 | చార్మినార్ | మిర్ జుల్ఫికర్ అలీ | ఎంఐఎం |
| 67 | చాంద్రాయణగుట్ట | అక్బరుద్దీన్ ఓవైసీ | ఎంఐఎం |
| 68 | యాకుత్‌పుర | జాఫర్ హుస్సేన్ (ఆధిక్యం) | ఎంఐఎం |
| 69 | బహదూర్‌పుర | మహ్మద్ ముబీన్ | ఎంఐఎం |
| 70 | సికింద్రాబాద్ | పద్మారావు గౌడ్ | బీఆర్ఎస్ |
| 71 | సికింద్రాబాద్ కంటోన్మెంట్ | లాస్య నందిత సాయన్న | బీఆర్ఎస్ |
| 72 | కొడంగల్ | అనుముల రేవంత్ రెడ్డి | కాంగ్రెస్ |
| 73 | నారాయణపేట | చిట్టెం పర్ణికా రెడ్డి | కాంగ్రెస్ |
| 74 | మహబూబ్‌నగర్ | యెన్నం శ్రీనివాస్ రెడ్డి | కాంగ్రెస్ |
| 75 | జడ్చర్ల | అనిరుధ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 76 | దేవరకద్ర | మధుసూదన్ రెడ్డి (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 77 | మక్తల్ | వాకిటి శ్రీహరి | కాంగ్రెస్ |
| 78 | వనపర్తి | తూడి మేఘారెడ్డి | కాంగ్రెస్ |
| 79 | గద్వాల | కృష్ణ మోహన్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 80 | అలంపూర్ | విజయుడు | బీఆర్ఎస్ |
| 81 | నాగర్‌కర్నూల్ | డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 82 | అచ్చంపేట | చిక్కుడు వంశీ కృష్ణ | కాంగ్రెస్ |
| 83 | కల్వకుర్తి | కసిరెడ్డి నారాయణరెడ్డి | కాంగ్రెస్ |
| 84 | షాద్‌నగర్ | కె.శంకరయ్య | కాంగ్రెస్ |
| 85 | కొల్లాపూర్ | జూపల్లి కృష్ణారావు | కాంగ్రెస్ |
| 86 | దేవరకొండ | నెనావత్ బాలూ నాయక్ | కాంగ్రెస్ |
| 87 | నాగార్జున సాగర్ | కుందూరు జయవీర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 88 | మిర్యాలగూడ | బత్తుల లక్ష్మారెడ్డి | కాంగ్రెస్ |
| 89 | హుజూర్‌నగర్ | నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి | కాంగ్రెస్ |
| 90 | కోదాడ | నలమడ పద్మావతి రెడ్డి | కాంగ్రెస్ |
| 91 | సూర్యాపేట | జగదీశ్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 92 | నల్గొండ | కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి | కాంగ్రెస్ |
| 93 | మునుగోడు | కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి | కాంగ్రెస్ |
| 94 | భువనగిరి | కుంభం అనిల్ కుమార్ రెడ్డి | కాంగ్రెస్ |
| 95 | నకిరేకల్ | వేముల వీరేశం | కాంగ్రెస్ |
| 96 | తుంగతుర్తి | మందుల శ్యాములు | కాంగ్రెస్ |
| 97 | ఆలేరు | బీర్ల ఐలయ్య | కాంగ్రెస్ |
| 98 | జనగామ | పల్లా రాజేశ్వర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 99 | స్టేషన్ ఘన్‌పూర్ | కడియం శ్రీహరి | బీఆర్ఎస్ |
| 100 | పాలకుర్తి | మామిడాల యశస్విని | కాంగ్రెస్ |
| 101 | డోర్నకల్ | జాటోత్ రామచందర్ నాయక్ | కాంగ్రెస్ |
| 102 | మహబూబాబాద్ | భుక్యా మురళీ నాయక్ | కాంగ్రెస్ |
| 103 | నర్సంపేట | దొంతి మాధవరెడ్డి (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 104 | పరకాల | రేవూరి ప్రకాశ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 105 | వరంగల్ వెస్ట్ | నాయిని రాజేందర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 106 | వరంగల్ ఈస్ట్ | కొండా సురేఖ | కాంగ్రెస్ |
| 107 | వర్ధన్నపేట | కేఆర్ నాగరాజు (ఆధిక్యం) | కాంగ్రెస్ |
| 108 | భూపాలపల్లి | గండ్ర సత్యనారాయణరావు | కాంగ్రెస్ |
| 109 | ములుగు | డి.అనసూయ (సీతక్క) | కాంగ్రెస్ |
| 110 | పినపాక | పాయం వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 111 | ఇల్లందు | కోరం కనకయ్య | కాంగ్రెస్ |
| 112 | ఖమ్మం | తుమ్మల నాగేశ్వర రావు | కాంగ్రెస్ |
| 113 | పాలేరు | పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి | కాంగ్రెస్ |
| 114 | మధిర | మల్లు భట్టి విక్రమార్క | కాంగ్రెస్ |
| 115 | వైరా | మాలోతు రామ్‌దాస్ | కాంగ్రెస్ |
| 116 | సత్తుపల్లి | మట్టా రాగమయి | కాంగ్రెస్ |
| 117 | కొత్తగూడెం | కూనంనేని సాంబశివరావు | సీపీఐ |
| 118 | అశ్వారావుపేట | జారె ఆదినారాయణ | కాంగ్రెస్ |
| 119 | భద్రాచలం | డాక్టర్ తెల్లం వెంకట్రావ్ | బీఆర్ఎస్ |





# హ్యాట్రిక్ ఎమ్మెల్యే సృష్టించిన పద్మరావు

- మెదటి నుండి చివరి రౌండ్ వరకు కొనసాగిన మెజార్టీ.
- సికింద్రాబాద్ ప్రజలకు కృతజ్ఞతలు పద్మరావు

**సికింద్రాబాద్,విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గం ( 70 ) అసెంబ్లీ ఎన్నికల్లో డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ (బీఆర్ఎస్) 78,223 ఓట్లతో 45.240 మెజారిటీతో సమీప అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పై గెలుపొందారు. 2వ,స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ కు 32,983 ఓట్లు రాగ , మేకల సారంగపాణి (బీజేపీ) ఓట్లు: 25,202తో మూడవ స్థానంలో నిలిచారు. పద్మరావు రావు మెదటి రౌండ్ నుండి మొదలు పెడితే చివరి రౌండ్ వరకు ప్రతి రౌండ్ లో అయిన మెజారిటీ పెరుగుతునే వచ్చింది.

**హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా చరిత్ర సృష్టించిన పద్మరావు**

ఇక సికింద్రాబాద్ ఎమ్మెల్యే గా టి.పద్మరావు హ్యాట్రిక్ సాధించిన నూతన రికార్డ్ తో చరిత్ర సృష్టించారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా ఈ మారు మరింత మెజారిటీ సాధించి ఇటూ సికింద్రాబాద్ అటు హైదరాబాద్ లో రికార్డ్ సృష్టించారు.పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ ర్యాలీతో అయిన ర్యాలీగాతో వెళ్లారు.అభిమానులు భారీ గజమాల తో అయినను సత్కరించారు.

పద్మరావు మాట్లాడుతూ కాంగ్రెస్ గాలి విస్తున్న సమయంలో 45,240 మెజారిటీతో గెలిపించిన సికిందాబాద్ ప్రజలకు నా విజయాన్ని అంకితం చేస్తున్నట్లు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారుల సాయంత్రం ఓయూ డీఆర్సీ కార్యాలయంలో లో తీసుకున్న అనంతరం అదివారం ఎన్నికల కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భాగోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు. ప్రచార సమయంలో యువత, కొత్త ఓటర్లు ఓటేస్తున్నాం, నిన్నే గెలిపిస్తున్నాం అన్నారని గుర్తు చేశారు. అప్పుడు కొంత అనుమానం కలిగినా నేటి ఫలితాలు సాక్ష్యం గా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో ఎవరికి సమస్య వచ్చినా నా కుటుంబ సభ్యులకు సమస్య వచ్చినట్లు భావిస్తానని పేర్కొన్నారు. నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం బి ఆర్ ఎస్ సీనియర్ నేత సుంకు రాంచందర్ గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు బి ఆర్ ఎస్ నాయకులు,కార్పోరేటర్స్ పాల్గొన్నారు.



## విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు (మెజారిటీ)

| | | |
|---|---|---|
| కొడంగల్ | రేవంత్ రెడ్డి | (31,849 మెజార్టీ) |
| నల్గొండ | కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి | (54332 మెజార్టీ) |
| ఆందోల్ | దామోదర్ రాజ నర్సింహా | (24,402 మెజార్టీ) |
| జుక్కల్(ఎస్సీ) | లక్ష్మీకాంతారావు | (1734 మెజార్టీ) |
| ఇల్లందు | కోరం కనకయ్య | (57309 మెజార్టీ) |
| మంథని | దుద్దిళ్ల శ్రీధర్ బాబు | (30,458 మెజార్టీ) |
| చెన్నూరు | వివేక్ వెంకటస్వామి | (37,515 మెజార్టీ) |
| మునుగోడు | కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి | (40590 మెజార్టీ) |
| హుజూర్ నగర్ | ఉత్తమ్ కుమార్ రెడ్డి | (32 వేల మెజార్టీ) |
| నిజామాబాద్ రూరల్ | డాక్టర్ భూపతి రెడ్డి | (21963 మెజార్టీ) |
| వర్ధన్నపేట | కే ఆర్ నాగరాజు | |
| పాలేరు | పొంగులేటి శ్రీనివాసరెడ్డి | (51341 మెజార్టీ) |
| మధిర | భట్టి విక్రమార్క | (35,190 మెజార్టీ) |
| మెదక్- | మైనంపల్లి రోహిత్ | (10157 మెజార్టీ) |
| అశ్వరావుపేట(ఎస్టీ) | జారె ఆదినారాయణ | (29,030 మెజార్టీ) |
| ములుగు | సీతక్క | (33700 మెజార్టీ) |
| రామగుండం | మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ | (56794 మెజార్టీ) |
| బెల్లంపల్లి | గడ్డం వినోద్ | ( 36878 మెజార్టీ) |
| పాలకుర్తి | యశస్విని రెడ్డి | |
| కల్వకుర్తి | కసిరెడ్డి నారాయణరెడ్డి | ( 5410 మెజార్టీ) |
| నారాయణఖేడ్ | పట్లోళ్ల సంజీవ్ రెడ్డి | ( 6547 మెజార్టీ) |
| నాగార్జున సాగర్ | జయవీర్ రెడ్డి | ( 55849 మెజార్టీ ) |
| వేములవాడ | ఆది శ్రీనివాస్ | ( 14581 మెజార్టీ ) |
| ఎల్లారెడ్డి | మదన్ మోహన్ | (24001 మెజార్టీ ) |
| మిర్యాలగూడ | బత్తుల లక్ష్మారెడ్డి | ( 48782 మెజార్టీ) |
| నకిరేకల్ | వేముల వీరేశం | ( 68839 మెజార్టీ ) |
| నర్సంపేట | దొంతి మాధవరెడ్డి | |
| పరిగి | రామ్మోహన్ రెడ్డి | (24013 మెజార్టీ ) |
| మానకొండూర్ | కవ్వంపల్లి సత్యనారాయణ | ( 32365 మెజార్టీ ) |
| ఇబ్రహీంపట్నం | మల్ రెడ్డి రంగారెడ్డి | ( 35401 మెజార్టీ ) |
| బోధన్ | సుదర్శన్ రెడ్డి | (3062 మెజార్టీ ) |
| మహబూబ్ నగర్ | యెన్నం శ్రీనివాస్ రెడ్డి | ( 18738 మెజార్టీ ) |
| తుంగతుర్తి (ఎస్సీ) | మందుల శామ్యూల్ | ( 51094 మెజార్టీ ) |
| పినపాక | పాయం వేంకటేశ్వర్లు | (34506 మెజార్టీ ) |
| నాగర్ కర్నూల్ | కూచుకుళ్ల రాజేష్ రెడ్డి | (5248 మెజార్టీ ) |
| ఆలేరు | బీర్ల ఐలయ్య | (49636 మెజార్టీ ) |
| దేవరకొండ | బాలు నాయక్ | ( 30021మెజార్టీ ) |
| వనపర్తి | టి. మేఘారెడ్డి | ( 25320 మెజార్టీ ) |
| వరంగల్ వెస్ట్ | నాయిని రాజేందర్ | ( 15331 మెజార్టీ ) |
| ధర్మపురి (ఎస్సీ) | అడ్లూరి లక్ష్మణ్ కుమార్ | (22039 మెజార్టీ ) |
| వరంగల్ ఈస్ట్ | కొండా సురేఖ | ( 15652 మెజార్టీ ) |
| పరకాల | రేవూరి ప్రకాశ్ రెడ్డి | (7941 మెజార్టీ ) |
| భూపాలపల్లి | గండ్ర సత్యనారాయణ | (52699 మెజార్టీ ) |
| డోర్నకల్ (ఎస్టీ) | రాంచంద్రు నాయక్ | ( 53131 మెజార్టీ ) |
| మహబూబాబాద్ (ఎస్టీ) | మురళీనాయక్ | (50171 మెజార్టీ ) |
| పెద్దపల్లి | సీహెచ్ విజయ రమణారావు | ( 55108 మెజార్టీ ) |
| మంచిర్యాల | కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు | ( 66116 మెజార్టీ ) |
| హుస్నాబాద్ | పొన్నం ప్రభాకర్ | (19344 మెజార్టీ ) |
| కోదాడ | ఎన్. పద్మావతి | (58172 మెజార్టీ) |
| తాండూరు | బి. మనోహర్ రెడ్డి | (6583 మెజార్టీ ) |
| వికారాబాద్ (ఎస్సీ) | గడ్డం ప్రసాద్ కుమార్ | ( 12893 మెజార్టీ ) |
| మక్తల్ | వాకిటి శ్రీహరి | ( 17525 మెజార్టీ ) |
| నారాయణ్ పేట్ | పర్ణిక చిట్టెం | (7951 మెజార్టీ ) |
| భువనగిరి | కుంభం అనిల్ కుమార్ రెడ్డి | ( 26201 మెజార్టీ ) |
| ఖానాపూర్ | వెడ్మ బొజ్జు | (4702 మెజార్టీ) |
| చొప్పదండి | మేడిపల్లి సత్యం | (37439మెజార్టీ) |
| జడ్చర్ల | అనిరుధ్ రెడ్డి | (15171 మెజార్టీ) |
| దేవరకద్ర | మధుసూధన్ రెడ్డి | (1392మెజార్టీ) |
| అచ్చంపేట | చిక్కుడు వంశీ కృష్ణ | (49326మెజార్టీ) |
| షాద్ నగర్ | శంకరయ్య | (7128 మెజార్టీ) |
| కొల్లాపూర్ | జూపల్లి కృష్ణారావు | (29931)మెజార్టీ) |
| వైరా | రాందాస్ మాలోత్ | ( 33045)మెజార్టీ) |
| సత్తుపల్లి | మట్టా రాగమయి | (19440 మెజార్టీ) |
| ఖమ్మం | తుమ్మల నాగేశ్వరరావు | (49381 మెజార్టీ) |
| కొత్తగూడెం | కూనంనేని సాంబశివరావు | (సీపీఐ) (26547 మెజార్టీ) |

## బీఆర్ఎస్ గెలిచిన స్థానాలు ఇవే..

01. కోవ లక్ష్మి, ఆసిఫాబాద్
02. అనిల్ జాదవ్, బోథ్
03. పోచారం శ్రీనివాస రెడ్డి, బాన్సువాడ
04. వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్కొండ
05. కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల
06. మాకునూరి సంజయ్, జగిత్యాల
07. కల్వకుంట్ల తారకరామారావు, సిరిసిల్ల
08. పాడి కౌశిక్ రెడ్డి, హుజూరాబాద్
09. తన్నీరు హరీశ్‌రావు, సిద్ధిపేట
10. సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్
11. కే మాణిక్‌రావు, జహీరాబాద్
12. చింతా ప్రభాకర్, సంగారెడ్డి
13. గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు
14. కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక
15. కల్వకుంట్ల చంద్రశేఖరరావు, గజ్వేల్
16. చామకూర మల్లారెడ్డి, మేడ్చల్
17. మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి
18. కేపీ వివేకానంద్, కుత్బుల్లాపూర్
19. మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి
20. బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్
21. డి.సుధీర్ రెడ్డి, ఎల్బీ నగర్
22. సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం
23. టీ ప్రకాశ్ గౌడ్, రాజేంద్రనగర్
24. అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి
25. కాలె యాదయ్య, చేవెళ్ల
26. ముఠా గోపాల్, ముషీరాబాద్
27. కాలేరు వెంకటేశ్, అంబర్‌పేట
28. దానం నాగేందర్, ఖైరతాబాద్
29. మాగంటి గోపీనాథ్, జూబ్లీహిల్స్
30. తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్‌నగర్
31. పద్మారావు గౌడ్, సికింద్రాబాద్
32. లాస్య నందిత సాయన్న, కంటోన్మెంట్
33. కృష్ణ మోహన్ రెడ్డి, గద్వాల
34. విజయుడు, అలంపూర్
35. జగదీశ్ రెడ్డి, సూర్యాపేట
36. పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ
37. కడియం శ్రీహరి, స్టేషన్ ఘన్‌పూర్
38. తెల్లం వెంకట్రావ్, భద్రాచలం
39. గంగుల కమలాకర్, కరీంనగర్

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
4
సోమవారం,
04.12.2023
హైదరాబాద్




# కాంగ్రెస్ ఎంపీలకు జై.. బీజేపీ ఎంపీలకు నై..!

## ఎంపీలపై ఓటర్ల విలక్షణ తీర్పు






**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటర్ల విలక్షణమైన తీర్పు ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీలో బీజేపీ స్థానాలు 3 నుంచి 8కి పెరగగా.. మరోవైపు ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు ఓటమి పాలయ్యారు. కరీంనగర్ అసెంబ్లీ నుంచి పోటీ చేసిన ఎంపీ బండి సంజయ్, కోరుట్ల నుంచి పోటీ చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి పోటీ చేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ హవా నడిచిన ఈ ఎన్నికల్లో బీజేపీ ఎంపీలు ముగ్గురు బీఆర్ఎస్ అభ్యర్థుల చేతిలో ఓటమి పాలవడం గమనార్హం. కరీంనగర్ నుంచి ఎంపీ బండి సంజయ్, మంత్రి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. కోరుట్లలో ఎంపీ అర్వింద్ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మీద, బోథ్ నుంచి ఎంపీ సోయం బాపూరావు బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ చేతిలో ఓడిపోయారు. ఇక ఇదే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి గెలుపొందడం విశేషం. బీజేపీ నుంచి పోటీచేసిన ముగ్గురు ఎంపీలు ఓటమి పాలవడం మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన ముగ్గురు ఎంపీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం ఓటర్లు ఇచ్చిన విలక్షణ తీర్పుగా రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. కాగా, దుబ్బాక నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసిన మెదక్ ఎంపీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై గెలుపొందారు.

# 'ఎర్రబెల్లి' అవుట్ !

- 40 ఏండ్ల రాజకీయ జీవితం 26 ఏండ్ల యశస్విని చేతిలో ఖతం
- పాలకుర్తి శని పోయిందంటున్న పౌరుషాల గడ్డ ప్రజలు
- దయాకర్‌రావు ఓటమిని సెలబ్రేట్ చేసుకుంటున్న స్థానికులు
- యశస్విని రెడ్డిపై పూర్తి నమ్మకం ఉంచిన పాలకుర్తి పల్లెలు
- ఘన విజయం అందించి 'ఔరా'అనిపించిన ఓటర్లు



**పాలకుర్తి, విశాల భారతి:** 40 ఏళ్ల రాజకీయ జీవితం.. ఓటమి ఎరుగని నేత. ఇవీ ఎర్రబెల్లి దయాకర్ రావు గురించి ఇప్పటి వరకు వినిపించిన మాటలు. కానీ ఇవన్నీ చరిత్ర పుటల్లో కలిసిపోయిన అధ్యాయాలు. అధికారంతో గర్వం తలకెక్కిన ఎంతటి నియంతలైనా ప్రజల ముందు తలవంచక తప్పదు. వాళ్ల ఆగ్రహానికి గురికాకతప్పదు. అలాంటివాళ్లకు ఎండ్ కార్డు పడక తప్పదని పాలకుర్తి ఎన్నికలు నిరూపించాయి. అధికారంతో కళ్లు నెత్తికెక్కిన ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు ఎండ్ కార్డు పలికారు.

**ఈ ఎన్నికల్లో హీనంగా ప్రవర్తించిన ఎర్రబెల్లి**

జననేత అని బీఆర్ఎస్ నేతలు గొప్పగా చెప్పుకొనే ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ ఎన్నికల్లో మాత్రం చాలా హీనంగా ప్రవర్తించారు. తన రాజకీయ జీవితానికి అడ్డుపడుతున్నారనే అక్కసుతో ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డిని చాలా ఇబ్బందులకు గురి చేశారు. మొదట్లో పౌరసత్వం పేరుతో ఝాన్సీరెడ్డికి టికెట్ రాకుండా చేసిన ఎర్రబెల్లి.. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచేందుకు యశస్విని రెడ్డిని అనేక ఇబ్బందులకు గురి చేశారు. "ఆమెకు టికెట్ రాదు.. స్థానికంగా ఉండరు.. వలస పక్షులు" అంటూ అనేక అసత్య ప్రచారాలు చేయించారు. ఝాన్సీరెడ్డి, ఆమె భర్త రాజేందర్ రెడ్డిలను ప్రచారంలో పాల్గొనకుండా అనేక కుట్రలు చేశారు. ఈ క్రమంలోనే రేపు ఎన్నికలు అనగా వాళ్ల ఇంటికి పోలీసులను పంపించి అమెరికా నుంచి వెళ్లిపోవాలంటూ నోటీసులు ఇప్పించారు. వాళ్లు ఏడుస్తుంటే చూసి రాక్షసానందం పొందారు. కానీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ ఎన్నికల్లో హీనంగా వ్యవవరించారని పాలకుర్తి ప్రజలు ఆరోపిస్తున్నారు. గత 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా ఉంటూ వస్తున్న దయాకర్ రావు .. ఈ ఎన్నికల్లో మాత్రం తన స్థాయికి తగ్గట్లు వ్యవహరించలేదని వారు విమర్శలు చేస్తున్నారు. ఆడబిడ్డలను అలా ఇబ్బందిపెట్టడం ఎంతమాత్రం కరెక్టు కాదని ఓ నిర్ణయానికి వచ్చారు. అందుకే యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఎర్రబెల్లికి తగిన గుణపాఠం చెప్పారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**26 ఏళ్ల యువతి చేతిలో ఎర్రబెల్లి చాప్టర్ క్లోజ్**

రాజకీయంలో అపార అనుభవమున్న ఎర్రబెల్లి దయాకర్ రావుకు 26 ఏళ్ల యువతి యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాభవం తప్పలేదు. ఝాన్సీరెడ్డి అయినా.. యశస్విని రెడ్డి అయినా.. ఇంకా ఎవరైనా సరే తనను ఓడించలేరు అని ఎర్రబెల్లి దయాకర్ రావు భావించారు. కానీ ఎంతటి నియంతలైనా కాల గర్భంలో కలిసిపోక తప్పదని ఈ అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. పాలకుర్తి నియోజకవర్గంలో తనను ఎదిరించేవారు లేరు అని విర్రవీగిన ఎర్రబెల్లి యశస్విని రెడ్డి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. 47,102 ఓట్లతో ఓటమి చవిచూశారు. ఎన్నికల రణరంగంలో ప్రజలే హీరోలనే విషయం ఎర్రబెల్లి ఓటమిని చూస్తే అర్థమవుతోంది. తన రాజకీయ జీవితాన్ని 26 ఏళ్ల వయసులో మొదలుపెట్టిన ఎర్రబెల్లి.. నేడు అదే వయసున్న యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు.

**శని పోయిందంటున్న పాలకుర్తి ప్రజలు**

ఎర్రబెల్లి ఓటమితో పాలకుర్తి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. 15 ఏళ్లుగా తమకు పట్టిన శని పోయిందంటూ బాహాటంగా చెబుతున్నారు. తమకు ఏదో చేస్తారనే ఆశతో ఎర్రబెల్లిని మూడు సార్లు గెలిపిస్తే ఘోరంగా మోసం చేశారని మండిపడుతున్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బంధు, రుణమాఫీ, ఉద్యోగాల పేరు చెప్పి తమను తీవ్రంగా మోసం చేశారని ఫైర్ అవుతున్నారు. అందుకే తమను మోసం చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావును తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పామని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఓటమిని పాలకుర్తి ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ప్రజలను పదే పదే మోసం చేయడం ఎవరి తరం కాదనే విషయాన్ని పాలకుర్తి ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ రావు ఓడించి మరోసారి నిరూపించారు.

# రేవంత్ ప్రస్థానమిది



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుముల రేవంత్ రెడ్డి తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు, వివాదాల ఓటములు, అవినీతి ఆరోపణలు, స్వపక్షం నుంచే విమర్శలు ఎదురైనా.. మాస్ ఫాలోయింగ్‌తో వాటన్నింటినీ తనదైన దూకుడుతో అధిగమించి జనాకర్షక నేతగా ఎదిగారు. ఎట్టకేలకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అందించారు.

**స్వతంత్ర అభ్యర్థిగా విజయం**

ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని కొండారెడ్డిపల్లిలో 1969లో రేవంత్‌రెడ్డి జన్మించారు. తండ్రి అనుముల నర్సింహరెడ్డి, తల్లి రామచంద్రమ్మ. రేవంత్‌రెడ్డి ఏవీ కళాశాల నుంచి బీఏ పూర్తి చేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుగ్గా వ్యవహరించారు. 2006లో మిడ్జిల్ మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. ఆ తర్వాత 2007లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి గెలుపొందారు. ఆ తర్వాత టీడీపీలో చంద్రబాబు నాయుడు అనుచరుడిగా ఎదిగారు. 2009, 2014 ఎన్నికల్లో కొడంగల్ నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు.ఆపార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఫ్లోర్‌లీడర్‌గానూ పనిచేశారు.

**కాంగ్రెస్‌కు మళ్లీ జీవంపోసారు**

2015 ఎమ్మెల్సీ ఎన్నికల్లో 'ఓటుకు నోటు కేసు'లో రేవంత్‌పై ఆరోపణలు సంచలనం రేపాయి. ఈ కేసులో అరెస్టై, బెయిల్ మీద విడుదలయ్యారు. తదనంతరం 2017 అక్టోబరులో కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీలో చురుగ్గా వ్యవహరించి.. స్వల్ప వ్యవధిలోనే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని అందుకొన్నారు. కాంగ్రెస్‌కు మళ్లీ జీవంపోసే ప్రయత్నం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓడిపోయినా.. మరుసటి ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు. రేవంత్ పనితీరును గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం.. 2021 జూన్‌లో ఆయన్ను పూర్తిస్థాయిలో టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. తాజా ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీని తానే ముందుండి నడిపించారు. అటు కొడంగల్‌తోపాటు కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీకి దిగి వార్తల్లో నిలిచారు. తన పాత స్థానం కొడంగల్ నుంచే మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత జైపాల్‌రెడ్డి దగ్గరి బంధువైన గీతారెడ్డితో 1992లో రేవంత్ వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉన్నారు.

# నల్గొండ కాంగ్రెస్ పార్టీ కంచుకోట

## జిల్లా 11 స్థానాలు కాంగ్రెస్ కే

- బారీ మెజారిటీతో కోమటి రెడ్డి బ్రదర్స్ విజయం
- నకిరేకల్ కాంగ్రెస్ వశం
- భారీ మెజారిటీతో వేముల గెలుపు
- నకిరేకల్ లో వేముల గెలుపును ముందే చెప్పిన విశాలభారతి దినపత్రిక



**నల్లగొండ,విశాలభారతి:**

10 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేసింది. ప్రభుత్వ ఏర్పాటుకి అవసరమైన స్థానాల్లో స్పష్టమైన మెజారిటీ సాధించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని విశాలభారతి దినపత్రిక ప్రత్యేక కథనాలతో చెప్పింది. కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట అయిన నల్లగొండ జిల్లాలో మొత్తం 12 స్థానాలకు 11 కాంగ్రెస్ పార్టీ గెలిచింది. నల్లగొండ కాంగ్రెస్ పార్టీ గెలుపులో కోమటి రెడ్డి బ్రదర్స్ పాత్ర చాలా కీలకం. నల్లగొండ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే నల్లగొండ జిల్లా స్థానాలు కీలకమని పట్టుదలతో జిల్లా బాధ్యతలని స్టార్ క్యాంపెయినర్ బువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బువనగిరి మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి లు బుజాన వేసుకుని ప్రచారం చేసి వారు గెలవడమే కాదు పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్సీ నియోజక వర్గ మైన నకిరేకల్ లో ఈసారి ఎన్నికలు మొత్తం వన్ సైడ్ జరిగాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే పై అసంతృప్తి, బిఆర్ ఎస్ పార్టీ పై వ్యతిరేకత వెరసి 68 వేల పైచిలుకు ఓట్లతో రికార్డు మెజారిటీతో వేముల వీరేశం గెలుపొందారు. నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపును విశాలభారతి దినపత్రిక నకిరేకల్ లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగేనా అనే శీర్షికతో కథనాన్ని రాసింది. నకిరేకల్ లో వేముల వీరేశం ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చారో ఆరోజే గెలుపు కాయమైంది. రాజకీయాల్లో గెలవడం ఓడిపోవడం సహజమే కానీ ఎప్పుడు మాదే అధికారమనే అహాన్ని వీడాలి. అంతే మరి ఓడలు బండ్లు ఐతాయి బండ్లు ఓడలు అయితాయి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి మరి...

**బిఆర్ఎస్ ఓటమికి కారణాలు.?**

ఎమ్మెల్యే చిరుమర్తి ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా బిఆర్ ఎస్ పార్టీ పై ప్రజా వ్యతిరేకత అలాగే ఎమ్మెల్యే రెండవ క్యాడర్ ని ఏర్పాటు చేసుకోకపోవడం. గెలవబోతున్న అనే ఓవర్ కాన్ఫిడెన్స్ దెబ్బ కొట్టింది. రాజకీయ ఉద్దండులు ఉన్న ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సఖ్యతగా మెలగక పోవడం కూడా ఓటమికి ఒక కారణమే. నేను అనే అహం పెరిగి కింది స్థాయి నాయకులని లెక్కచేయకుపోవడం, ముఖ్య నాయకులకి బాధ్యతలు అప్పజెప్పకపోవడం. ఇంకొక విషయం ఏంటంటే ఎవరిని పూర్తిగా నమ్మడు, వారి మాటలని లెక్కచేయడనేది నాయకుల వాదన. ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి చెప్పడం తగ్గించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల గూర్చి కోమటిరెడ్డి బ్రదర్స్ ని టార్గెట్ చేసి మాట్లాడటం చాలా మైనస్ అయిందని చెప్పొచ్చు. ముఖ్యంగా కొంత మంది పత్రిక ప్రతినిధులు, నాయకుల మాటలని విశ్వసించి తప్పు చేశానని ఎన్నికలకి ఒకరోజుకి ముందు ముఖ్య నాయకులతో తెలిపి అసహనం వ్యక్తం చేయడం కొసమెరుపు. అంటే వారు ఎమ్మెల్యే ముందు గొప్ప అనిపించుకోవడానికి జోల పాడారు అని ఎమ్మెల్యే కి లేట్ గా అర్థం అయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభమని చర్చ జరుగుతుంది.

**వేముల గెలుపుకు కారణాలు!.**

ప్రభుత్వంపై ప్రజలకి వ్యతిరేకత పెరగడం కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాలు, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గూర్చి మాత్రమే ప్రచారం చేసి సక్సెస్ అయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గ్రాఫ్ పెరగడం, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కి అధికారం ఇవ్వాలని ప్రజల్లో అనుకూలత పెరగడం కారణమైతే నకిరేకల్ నియోజకవర్గంలో గత 5 సం.లలో వేముల వీరేశం చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల్లో ఆదరణ పెరిగింది. కరోనా సమయాల్లో నా అనే వాళ్ళే దగ్గరికి రాని పరిస్థితుల్లో నేనున్నానంటూ కరోనాని లెక్కచేయకుండా చేసిన సేవ చాలా గొప్పది. ఎలాంటి సందర్భాలలో నైనా కార్యకర్తల్లో, నమ్మిన వారిలో ధైర్యాన్ని నింపారు. నకిరేకల్ నియోజక వర్గ ప్రజలు మార్పుని కోరుకున్నారు కాబట్టే బారీ మెజారిటీతో వేముల ని గెలిపించారు.

# ఓయూను వీసీ నిర్వీర్యం చేశారు

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ ఆత్మగౌరవానికి అహంకారానికి జరిగిన పోరాటంలో విద్యార్థులు మరియు నిరుద్యోగుల కన్నీటి చుక్కలు, విద్యార్థుల ఆవేదనలు విద్యా సంస్థల యొక్క నిర్వీర్యం విశ్వవిద్యాలయం భూకబ్జాల పాపం తాకి కెసిఆర్ ప్రభుత్వము నిరంకుశ పాలన చర్మ గీతం పాడిన తెలంగాణ ప్రజలు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో బానిస సంకెళ్లు తెంపుకున్న సందర్భంగా ఆనందోత్సవాల్లో విశ్వవిద్యాలయ విద్యార్థులు స్వీట్లు పంపకం కడారి సురేష్, వినీత్ రాఘవ్, అశోక్ నాయక్, సతీష్, గోపి, శ్రీశైలం, కృష్ణనాగరాజు తో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు పరిపాలనా భవన్ ఎదుట టపాస్ కాల్చి బి ఆర్ ఎస్ ఏజెంట్ గా వ్యహరించిన వీసీ వెంటనే వెళ్లి పోవాలని కోరారు.







# అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**చిట్యాల,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగరికల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం 68 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందడం తో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు ఎస్కే ఇబ్రహీం ,ఎళ్ల మల్లేష్, జిట్టా చంద్రకాంత్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు



- **పొన్నం ప్రభాకర్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు మాజీ ఎంపీటీసీ దొనికెన వెంకటస్వామి కృతజ్ఞతలు**

**సైదాపూర్, విశాలా భారతి:** పొన్నం ప్రభాకర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు మాజీ ఎంపీటీసీ సభ్యులు దొనికేన వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎగ్జిట్ పోల్స్ లో అంచనా వేసినట్లే కాంగ్రెస్ పూర్తి మెజార్టీతో దూసుకుపోతుంది. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి పెద్దగా పోటీ లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు ఎన్నో లోకల్ పార్టీలు కాంగ్రెస్ కన్నా తమ తమ రాష్ట్రాలలో ఆధిక్యంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా కాంగ్రెస్ బాగా బలంగా ఉండే తెలంగాణ లో కూడా దాదాపు పది సంవత్సరాలు కాంగ్రెస్ మాటే లేకుండా పోయింది. ఈ పదేళ్లు అక్కడ సీఎం కేసీఆర్ తిరుగులేని రాజుగా పరిపాలించారు. అయితే మళ్లీ ఇప్పుడు పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ కేసీఆర్ పైన తన సత్తా చాటుకుంది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ గద్దం అబ్బయ్య సమ్మి రెడ్డి, కాశపాక వీరస్వామి, మిస బిరయ్య, వీరగోని శంకర్, వీరగోని సదానందం, కాశపాక రాజు, అజయ్, మనోజ్ ,కాశపాక సుజాత, రాజమ్మ, లక్ష్మి, మంగ, అనగోని రవీందర్, సదానందం రమేష్, అశోక్, వెంకటేష్, మహేష్, కాశపాక పోచయ్య, గుర్రం రామస్వామి, వీరగోనిమొగిలి రవీందర్ శ్రీనివాస్ ఆర్ఎంపీ డాక్టర్లు రమేష్ తిరుపతి రాము కొమురయ్య సురేష్ నాని ఆంజనేయులు మనోజు వంశీ కౌశిక్ అమర్ తదితరులు పాల్గొన్నారు.







# చెన్నూర్ విజేత వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్, విశాల భారతి:** చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఘన విజయం సాధించారు. 17 రౌండ్లలో వివేక్ కు 85,916 ఓట్లు పడగా, సుమన్ కు 50,431 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ పై 37,189 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఘన విజయం సాధించిన సందర్భంగా మందమర్రి పట్టణంలో వివేక్ తనయుడు వంశీ పాల్గొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన మార్కెట్ కూడలిలో టపాసులు కాల్చారు. బస్టాండ్ లో కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు.



# బిజెపిని గెలిపించడానికి శ్రమించిన వారందరికీ కృతజ్ఞతలు

**- ఏలేటి అన్నపూర్ణమ్మ**



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి గెలవకపోయినప్పటికి బిజెపిని గెలిపించడానికి తీవ్రంగా శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు, బిజెపి గెలుపు కోసం ఓటు వేసిన ప్రతిఒక్కరికి బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ కృతజ్ఞతలు తెలియజేసారు. కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో ఆమె ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ బాల్కొండ ఎన్నికల్లో అక్రమ డబ్బు, మద్యం ఏరులైపారిందన్నారు. బాల్కొండ ప్రజలకు ఎలాంటి కష్టాలు, బాధలు ఉన్నగాని నిరంతరం మీకు అందుబాటులోనే ఉండి సాధ్యమైనంత వరకు సేవ చేయడానికి కృషిచేస్తానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును అంగీకరిస్తూ, గౌరవిస్తున్నానని అన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడొద్దన్నారు. ఎన్నికల సమయంలో బిజెపికి సహకరించిన ప్రజలకు, రైతులకు, యువకులకు, మహిళలకు,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పినపాక గడ్డపై విజయకేతనం ఎగరవేసిన కాంగ్రెస్

- **10 సంవత్సరాల తర్వాత పినపాక గడ్డ పై రెపరెపలాడిన కాంగ్రెస్ జెండా**
- **పాయం గెలుపు తో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం**
- **నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు**



**మణుగూరు, విశాల భారతి :** తెలంగాణ గడ్డపై గెలుపే లక్ష్యంగా టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేసింది మ్యాజిక్ ఫిగర్ 60 దాటి తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పినపాక అడ్డాగా బలంగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొంగులేటి సారథ్యంలో టికెట్ సాధించిన పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అత్యంత ఉత్సాహాన్ని నింపింది. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన గడపగడపకు తిరిగి ప్రచారాన్ని ఒక ఉద్యమాన్ని నిర్వహించారు. సిపిఐ, టిడిపి మద్దతు ఇవ్వడంతో ఇంకా బలం పుంజుకొనీ అఖండ మెజార్టీతో నియోజకవర్గంలో ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని రేగానీ మట్టికరిపించారు. తనకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని తన వద్ద డబ్బులు లేకున్నా ప్రజల అభిమానం ఉందని ఎలుగెత్తి చెప్పిన పాయం మాటలు ప్రజలు వమ్ము చేయకుండా అఖండ మెజార్టీతో గెలిపించారు. రేగా మాయం పాయం ఖాయం అనే నినాధంతో, నియోజకవర్గ ప్రజానీకం ఒకే ఒక్క నిర్ణయంతో ఓట్లు వేసినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు, అధికార పార్టీ అభ్యర్థి పై ఉన్న తీవ్ర వ్యతిరేకతను ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పారు. ద్వితీయ శ్రేణి నాయకత్వం మండలాల్లో ఏకపక్షంగా వ్యవహరించిన తీరు కూడా అధికార పార్టీ ఘోర పరాయానికి కారణంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిమానం, మంచితనం ప్రజలతో ఉన్న అనుబంధమే నేడు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా చేసిందని యావత్ ప్రజానీకం రాజకీయ మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు.

పాయం గెలుపు కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకొచ్చి కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సవాన్ని నింపింది. గత 10 సంవత్సరాలుగా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరలేదు. కానీ పాయం వెంకటేశ్వర్లు అభ్యర్థిగా ప్రకటించిన నాడే కాంగ్రెస్ పార్టీ జెండా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన రెపరెపలాడింది. అదే ఊపు ఓట్ల వరకు కొనసాగి గెలుపు రూపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉన్న ప్రేమ అభిమానాలను భారీ మెజార్టీతో చూపించారు. పాయం వెంకటేశ్వర్లు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఊరటం ఇచ్చింది.

నియోజకవర్గంలో అధికార పార్టీకి ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ సక్సెస్ అయిందని చెప్పవచ్చు, గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లో టిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ బాగా పనిచేసింది, ఫలితంగా టిఆర్ఎస్ను ఢీకొట్టే దిశగా బలంగా అడుగులు వేయగలిగింది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, డిక్లరేషన్ ద్వారా ఆ వర్గాలకు మరింత దగ్గర అయ్యే ప్రయత్నం చేసింది కాంగ్రెస్. పినపాక నియోజకవర్గం లో కాంతారావు పై తీవ్రమైన వ్యతిరేకత ఉండటం కాంగ్రెస్కు కలిసి వచ్చింది. ఎమ్మెల్యే అభ్యర్థులను అధికార పార్టీ మార్చకపోవడంతో కాంగ్రెస్కు మరింత బలం కలిసి వచ్చింది. ఐదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, మంజూరు చేయకపోవటాన్ని ప్రజల్లోకి బాగా తీసుకెళ్లారు పాయం వెంకటేశ్వర్లు.

ఇక డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయాన్ని ప్రధాన అంశంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు లేదని, కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని ఊర్లు వేలాది ఉన్నాయనే విషయాన్ని పాయం ప్రధానంగా ప్రస్తావించారు. దళిత బందు, బీసీ బందు పథకాల్లో అధికార పార్టీ నేతల ప్రమేయం కూడా కాంగ్రెస్కు అనుకూలంగా మార్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లోని నేతలందరూ సమైక్యంగా కలిసి ప్రచారంలో పాల్గొని కలిసి ముందు నడవడం, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ నియోజకవర్గం మణుగూరులో పర్యటనలు చేయడి పార్టీలో మరింత జోష్ ని పెంచుకునీ ఇలా అన్ని రకాలుగా అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఘన విజయాన్ని సాధించారు.

నియోజకవర్గంలో ప్రతి మండలాల్లో విజయోత్సవాలు ఊపందుకున్నాయి. ప్రతి మండల కేంద్రంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్నారు .గ్రామ గ్రామాన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. పినపాకలో పాయం విజయం సాధించడమే రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం ఆ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు 10 సంవత్సరాలుగా దూరమైన అధికారం నేడు చేతికి రావడంతో ఎంతో ఊరటం ఇచ్చిందని చెప్పవచ్చు. ప్రతి ప్రభుత్వ పథకానికి కమిషన్ గుంజుకునే ఎమ్మెల్యేకు స్వస్థపలి కామని ఇది ప్రజల గెలుపుని నియోజకవర్గ ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు.

# హస్తం హవాలో కారు జోరు

- **కారు-కలిసొచ్చిన కమలం ఓటింగ్**
- **గట్టి పోటీలో గట్టెక్కిన బిఆర్ఎస్**
- **గాంధీకే జై కొట్టిన శేరిలింగంపల్లి ఓటర్లు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన 2023 సార్వత్రిక ఎన్నికల్లో హస్తం పార్టీ హవా వీస్తోందని ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నివేదికలు ఇవ్వడంతో హస్తం హవాకు బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని తెలిపాయి. హస్తం హవాలోనూ శేరిలింగంపల్లి ఓటర్లు తమ సంపూర్ణ మద్దతు గాంధీకే నని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ విజయ డంకా మోగిస్తాడని గట్టి నమ్మకంతో ఉన్న ఆ పార్టీ నాయకులకు బిఆర్ఎస్ గెలుపుతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. కారు జోరుకు ఏ దశలోను అడ్డు లేకుండా జెట్ స్పీడ్ లో దూసుకుపోయిందంటే శేరిలింగంపల్లి కా షేర్ అరికెపూడి గాంధీ నేనని ఓటింగ్ సరళిని బట్టి తెలుసుకోవచ్చు.

**మొత్తం ఓట్ల వివరాలు..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో 7లక్షల 32 వేల 506 మంది ఓటర్లు ఉండగా, అందులో 3 లక్షల 57 వేల 812 ఓట్లు పోలయ్యాయి. పురుష ఓటర్లు 3 లక్షల 88 వేల 482 మంది ఉండగా, లక్ష 87 వేల 251 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 3 లక్షల 43 వేల 876 మంది ఉండగా అందులో లక్ష 70 వేల 176 మంది ఓటు వేశారు. థర్డ్ జెండర్ 49 మంది ఉండగా అందులో 22 మంది ఓటు వేశారు. దీంతో మొత్తం 48.85 శాతం పోలింగ్ నమోదయింది.

# వచ్చే ఐదు ఏళ్లలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు

**పాతూరి సుధాకర్ రెడ్డి**



**మేడ్చల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబ మంత్రుల ఎమ్మెల్యేల బిఆర్ఎస్ నాయకుల విచ్చలవిడి అవినీతి అక్రమాల భూకబ్జాల అరాచకాల కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు రాజకీయంగా ఓడించి బొంద పెట్టారు. ప్రజాస్వామ్యంలో అవినీతి అక్రమాలు కుటుంబ పాలన చేసిన కాంగ్రెస్ గాంధీ కుటుంబం లాలు ప్రసాద్, మూలాయం, మాయావతి, ఎన్టీఆర్, అలాంటి అనేక పార్టీలను ఆది నాయకులకు చిత్తుగా ఓడించి గుణపాఠం నేర్పిన భారత దేశ ప్రజలు అదే వరబడికను కొనసాగించిన తెలంగాణ ప్రజలు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలంగా ఉన్న మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఛత్తీస్గడ్ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ను తుడిచిపెట్టి విజయకేతనం వేగరవేసిన భారతీయ జనతా పార్టీ మోడీ నాయకత్వంని అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో కామారెడ్డిలో తెలంగాణ తెచ్చిన అని చెప్పుకునే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను, కాబోయే ముఖ్యమంత్రి నేనే అనే రేవంత్ రెడ్డిని మట్టి కరిపించి కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి బిజెపి కాషాయ జెండా ఎగరవేసి బిజెపి భావజాలం చూపించారు. అనేక కారణాలతో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయింది. వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో బిజెపి కాషాయ జెండా విజయం సాధించడానికి కావలసిన ఓట్ల శాతం ప్రజాభిమానాన్ని శక్తిని ఇచ్చిన తెలంగాణ ప్రజలు. కచ్చితంగా ఇది కాంగ్రెస్ పార్టీ సొంత విజయం కాదు కేవలం కేసీఆర్ ప్రభుత్వం మీద వ్యతిరేకత రేవంత్ రెడ్డి కృషి వల్లనే కాంగ్రెస్ గెలవగలిగిందని. కాంగ్రెస్ పార్టీ అనేది అభివృద్ధి నిరోధక పార్టీ విచ్చలవిడి అవినీతి అక్రమాలకు హిందుత్వ విధ్వంసానికి కాంగ్రెస్ పుట్టినిల్లు కచ్చితంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుపై కాంగ్రెస్ చేసే ప్రజావ్యతిరేక సమస్యలపై పోరాటంతో తెలంగాణలో బిజెపి మోడీ నాయకత్వంలో బిజెపి కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు.



# హ్యాట్రిక్ కొట్టిన మల్లారెడ్డి

- **బోడుప్పల్ లో బిఆర్ఎస్ పార్టీ విజయోత్సవం**
- **బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**

**బోడుప్పల్ ,విశాలభారతి:** మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి విజయం సాధించడంతో బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పార్టీ నేతలు కార్యకర్తలు ఒకరినొకరు మిఠాయిలు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి. డిప్యూటీ మేయర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా కాంపెల్లి సమ్మయ్య

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడిగా కాంపెల్లి సమ్మయ్య ఎన్నికయ్యారు. ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్ కాంపెల్లి సమ్మయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మట్లాడుతూ రాబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో కార్మికులను ఏకం చేసి ఐఎన్టీయూసీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండ కృషి చేస్థానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అందించిన జనక్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కౌన్సిల్ సినియర్ ఉపాధ్యక్షుడు ధర్మపురి, ఉపాధ్యాక్షులు శంకర్రావు, తిరుపతిరాజు, సెంట్రల్ కౌన్సిల్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేందర్, ఆర్జి 1 ఉపాద్యక్షుడు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 50వేల 253 ఓట్ల మెజార్టీతో
# గెలుపొందిన మందుల సామెల్



**తుంగతుర్తి, విశాల భారతి:** తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామెల్ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి బలంగా ఉన్న నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిట్టచివరి నిమిషంలో టికెట్ సాధించిన మందుల సామెల్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అత్యంత ఉత్సాహాన్ని నింపింది. తుంగతుర్తి నియోజకవర్గం ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామిల్ తెలంగాణ ఉద్యమంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమాన్ని నడిపి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన గడపగడపకు తిరిగి ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మండల హామీలను పక్కన పెట్టి ఉద్యమ నేపథ్యంలో వచ్చిన గాదరి కిషోర్ కుమార్ కు రెండుసార్లు టికెట్ ఇవ్వడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సామెల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో సర్వేలో సామేలుకు ప్రజాబలాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరిగింది. సామెల్కు టికెట్ ఇవ్వడంతో నామినేషన్ వేయడానికి వచ్చిన రోజు స్వచ్ఛందంగా వచ్చిన వేలాది మంది ప్రజానీకాన్ని చూసి నాడే కాంగ్రెస్ గెలుపు ఖాయమని రాజకీయ మేధావులు పరిగణించారు. సామెల్కు ఉద్యమ నేపథ్యం, సామాజికత ,కాంగ్రెస్ పార్టీ అండ మూడు కలియడంతో అఖండ మెజార్టీతో నియోజకవర్గంలో ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మట్టికరించారు. తనకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని తన వద్ద డబ్బులు లేకున్నా ప్రజల అభిమానం ఉందని ఎలుగెత్తి చెప్పిన సామేలు మాటలు ప్రజలు వమ్ము చేయకుండా అఖండ మెజార్టీతో గెలిపించారు. నియోజకవర్గ ప్రజానీకం ఒకే ఒక్క నిర్ణయంతో ఓట్లు వేసినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు, అధికార పార్టీ అభ్యర్థి పై ఉన్న తీవ్ర వ్యతిరేకతను ఓట్ల రూపంలో ప్రదర్శించారు. ద్వితీయ శ్రేణి నాయకత్వం మండలాల్లో ఏకపక్షంగా వ్యవహరించిన తీరు కూడా అధికార పార్టీ ఘోర పరాయానికి కారణంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో ఏ ఎమ్మెల్యే సాధించని అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా, శక్తిగా మందుల సామేలు ఘనతకి ఎక్కారు. సామెల్ మంచితనం ప్రజలతో ఉన్న అనుబంధమే నేడు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా చేసిందని యావత్ ప్రజానీకం రాజకీయ పండితులు మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. సామెల్ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఊరటనిచ్చింది. గత 15 సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరలేదు. కానీ మందుల సామేలు అభ్యర్థిగా ప్రకటించిన నాడే కాంగ్రెస్ పార్టీ జెండా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన రెపరెపలాడింది. అదే ఊపు ఓట్ల వరకు కొనసాగి గెలుపు రూపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉన్న ప్రేమ అభిమానాలను భారీ మెజార్టీతో చూపించడం జరిగింది. సామెల్ గెల్పొందడం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఊరటం ఇచ్చింది. ముఖ్యంగా సామేలుకు వెన్ను దన్నుగా నిలిచిన కోమటిరెడ్డి బ్రదర్స్ మార్క్ రాజకీయం తుంగతుర్తి నియోజకవర్గంలో బాగా పని చేసిందని చెప్పవచ్చు. సామెల్కు అన్ని రకాల అండగా నిలిచిన కోమటిరెడ్డి బ్రదర్స్ ఈ విజయాన్ని తమ విజయంగా భావించవచ్చు. సామెల్ విజయంతో 9 మండలాల్లో విజయోత్సవాలు ఊపందుకున్నాయి. ప్రతి మండల కేంద్రంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్నారు .



## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**శాలిగౌరారం, విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు గారు అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండల పరిధిలోని ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలో అరాచక పాలనకు అవినీతికి అక్రమానికి ధర్మానికి మధ్య జరిగిన యుద్ధంలో ధర్మం గెలిచిందని ప్రజలు అత్యధిక మెజార్టీతో మందుల సామేలును గెలిపించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలను నిర్వహించుకున్నారు. శాలిగౌరారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి 7,426 ఓట్ల మెజార్టీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసే మందుల సామేలు గెలుపులో కీలకంగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలేరు ప్రజలకు కృతజ్ఞతలు

- పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ



**పాలేరు, విశాల భారతి:** పాలేరు నియోజకవర్గంలో నవంబర్ 30 వ తారీఖున గురువారం జరిగినటువంటి ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి అయినటువంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు నాలుగు మండల నాయకులు కార్యకర్తలు బూతు ఏజెంట్లకు యువకులు శక్తి వంచన లేకుండా కష్టపడి చాలా ప్రశాంతంగా ఎలక్షన్లో పాల్గొనటమే కాకుండా ప్రతి ఒక్కరితో ఓటు వేపించి వాలంటరీగా పనిచేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీద నమ్మకంతో పనిచేసి పొంగులేటి కి విజయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ పాలేరు నీయోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓరాహోరి పోరులో గెలిచిన తెల్లం

- ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన తెల్లం.
- కాంగ్రెస్ కి వెళ్తాడని జోరుగా ప్రచారం



**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్. పార్టీల మధ్య వరాహూర్ పోటీ నెలకొంది నువ్వా నేనా అనే ఉత్కంఠ కు తెర తెరదించింది. అతి స్వల్ప మెజారిటీ ఓట్లతో విజయం సాధించాడు. మొత్తం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష 48వేల 661 ఓట్లు ఉండగా పోలైన ఓట్లు 1,17, 447 ఓట్లు పోలయ్యాయి పోటీలో మొత్తం 14మంది అభ్యర్థులు ఉండగా బి ఆర్ ఎస్ నుండి తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ నుండి పోదెం వీరయ్యకు మధ్య హోరాహోరి పోరు కొనసాగింది మొదటి రౌండ్లో వీరయ్య ముందంజలో కొనసాగుగా వాజేడు వెంకటాపురం వీరయ్యకు వీరయ్యకు మెజార్టీ చూపించగా తర్వాత రౌండ్లు వెంకటాపురం దుమ్ముగూడెం భద్రాచలం నువ్వా నేనా అన్నట్లు రౌండ్లు కొనసాగాయి అంతిమంగ తెల్లం వెంకటరావును విజయం వరించింది వెంకట్రావుకు 52వేల తొమ్మిది వందల 12 ఓట్లు రాగా వీరయ్య కు 47 వేల 157 ఓట్లు నమోదయ్యాయి కాగా 5 75 5 ఓట్ల మెజార్టీతో తెల్లం వెంకట్రావు విజయాన్ని సాధించాడు. ఈ సందర్భంగా తెల్ల వెంకటరావు నియోజవర్గ ప్రజలకు అభినందనలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణులో సంబరాలు

- అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలు

**కోదాడ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి 58 వేల అత్యధిక మెజార్టీ గెలుపొందడం సంతోషకర విషయం అని నియోజకవర్గ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అవినీతి, అక్రమాల మూలంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధిలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలు.



## సింగరాజు పల్లి లో కాంగ్రెస్ నేతల విజయోత్సవాలు

**దేవరుప్పుల, విశాల భారతి:** పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మామిడాల యశస్విని రెడ్డి గెలుపు పొందిన సందర్భంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ పెద్ద మల్లారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఇప్ప. పృథ్వీ రెడ్డి ఆధ్వర్యంలో జనగామసూర్యాపేట రహదారి ప్రధాన చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి తదనంతరం ఫుల్ జోష్ గా టపాసులు పేల్చి,రంగులు చల్లుకొని, డీజే తో సంబరాలు నినాదాలు చేసి విజయోత్సవ సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తదనంతరం ప్రచారంలో గాయపడ్డ అటికం కిరణ్ గౌడ్ వద్దకు వెళ్లి పలకరింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నల్ల యాదగిరి, కొంగరి రాములు, ఊట్ల శివారెడ్డి, మేకపోతుల నరసయ్య, కొండ చిన్న మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండ నర్సిరెడ్డి, కత్తుల నర్సిరెడ్డి, అటికం ఎల్లయ్య, నరసయ్య, జోగు మల్లయ్య, జోగు శ్రీశైలం, జోగు నరసయ్య, తాల్లపెల్లి వేణు, జాటోత్ చంద్రయ్య, పెండల సిద్దయ్య, అంజయ్య తాళ్లపల్లి ఐలయ్య, కొమ్ము నాగయ్య, మట్ట రాములు, కత్తుల సంపత్ రెడ్డి, చింతల శ్రీను, అటికం నాగరాజు, కొమ్ము సాయి,మేడ యాదగిరి, వారాల మల్లేష్, నల్ల పవన్, మేడ రాములు, మేడ యేశోబు, రాపాక ముత్తయ్య, గర్దాస్ ఉపేందర్, రాపాక సుమన్, మరియు గ్రామ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పద్మావతి గెలుపుతో సంబరాలు చేసుకుంటున్న తుమ్మగూడెం గ్రామ ప్రజలు

**మోతె విశాల భారతి:** మోతె మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో పద్మావతి గెలుపుతో సంబరాలు చేసుకుంటున్న తుమ్మగూడెం గ్రామ ప్రజలు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు నల్లు కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ. పద్మావతి గెలుపుతో ఘనంగా సంబరాలు జరుపుకుంటున్న ఆయన అన్నారు. టపాసులతో రంగులతో ఘనంగా ఊరేగటం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదగాని సత్యం, మాదగాని రామ్మూర్తి, మాదాసు శ్రీను, యువజన నాయకుడు రామాచారి, మాదాసు సైదులు, మదాసు వెంకన్న, ఉబ్బ పెళ్లి మధుసూదన్, బొడ్డు హుస్సేన్, కొడకాండ్ల లక్ష్మారెడ్డి పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మా వతి గెలుపు తో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

**మోతె విశాల భారతి:** కోదాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉత్తమ్ పద్మావతి గెలుపొందడం తో మోతె మండల కేంద్రం లోని ర్యాలీ నిర్వహించారు అనంతరం టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం గ్రామ ఉప సర్పంచ్ దోసపాటి రాములు మాట్లాడుతూ కోదాడ నియోజక వర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం తో పది సంవత్స రాలు గా అధికారం కోల్పోయిన తెలంగాణ లో నిరుద్యోగులు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేక పోవడం తో నిరాశ నిస్పృహలకు గురైన తీరుకు ఓటు ద్వారా బిఅర్ యస్ ప్రభుత్వాన్ని గద్దె దించారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారంటీ లతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటీ యేసు మండల నాయకులు బొడ్డు సాలయ్య గ్రామ అద్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి లింగా రెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యం డి ఫరీద్ వనం వెంకన్న నాగరాజు డి నాగయ్య మందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ప్రజలకు కృతజ్ఞతలు యశస్విని రెడ్డి

**దేవరుప్పల మండల పార్టీ అధ్యక్షు లు పెద్ది కృష్ణమూర్తి**



**దేవరుప్పుల, విశాల భారతి:** పాలకుర్తి నియోజక వర్గం లో నవంబర్ 30 వ తారీఖున గురువారం జరిగినటువంటి ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి అయినటువంటి యశస్విని రెడ్డి ని ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు నాయకులకు మండల నాయకులు కార్యకర్తలు బూతు ఏజెంట్లకు యువకులు శక్తి వంచన లేకుండా కష్టపడి చాలా ప్రశాంతంగా ఎలక్షన్లో పాల్గొనటమే కాకుండా ప్రతి ఒక్కరితో ఓటు వేపించి వాలంటరీగా పనిచేస యశస్విని రెడ్డి మీద నమ్మకంతో పనిచేసి యశస్విని రెడ్డికి విజయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ దేవరపుల మండల నాయకులు పెద్ది కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## కాసోజు శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

**బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ**



**కోదాడ, విశాల భారతి:** తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాల జాబు కేలండర్, నిరుద్యోగభృతి, ఉచిత విద్య, ఉచిత వైద్యం, గృహ నిర్మాణానికి కావలసిన అవసరాలు పేద ప్రజలను ఆదుకోవడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాసోజు శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చేసుకున్న సమయంలో అమ్మ అని అనకుండా జై తెలంగాణ అన్నాడని కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 9 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మాట నిలబెట్టుకొని పేద వర్గాలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పాటు కాబోయే ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేట అశోక్, సిరికొండ అజయ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, రచ్చ ఉపేందర్, మండవ వెంకన్న, తోకల సతీష్ పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించిన నియోజక వర్గ ప్రజలకు ధన్యవాదాలు

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**



**కోదాడ, విశాల భారతి:** కోదాడ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిచిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అహర్నిశలు రాత్రనకా పగలనకా కష్టపడ్డ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలకు పాల్పడిన నాయకులను తరిమికొట్టాలని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు.



## మందుల సామేలుకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

**శాలిగౌరారం, విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మందుల సామేలును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు నాకు కృషి చేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను మందుల సామేలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదల నరేందర్ రెడ్డి చాడ సురేష్ రెడ్డి అశోక్ రెడ్డి వేముల గోపీనాథ్ కట్లకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గాలి ముందు సూర్యాపేట ప్రజల చైతన్యమే గెలిచింది

**ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి యజ్ఞాన్ని కొనసాగిస్తా**



**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట ప్రజలు మూడవసారి గెలిపించి ఇచ్చిన ప్రోత్సాహంతో అకుంఠిత దీక్ష అనునిత్యం ప్రజల రక్షణ, అభివృద్ధి కొసం పని చేస్తానని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. మూడవసారి గెలుపొందిన సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడినారు. మూడవసారి గెలిపించి, ఆశీర్వదించిన సూర్యాపేట మహాశయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ గాలి ముందు సూర్యాపేట ప్రజల చైతన్యమే గెలిచింది అన్నారు.సూర్యాపేట ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేశానని భావిస్తున్నన్న ఆయన ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి యజ్ఞాన్ని కొనసాగిస్తా అన్నారు. నా విజయంలో నేతలు , కార్యకర్తలు ప్రజల తొ పాటు ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు.నామీద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని , ఆకాంక్షలను నిజం చేస్తా అన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున ప్రజల కోసం పని చేస్తా అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే వాళ్లు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని అన్నారు.ప్రజలకు ఆలోచన కనుగునంగా పనిచేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంటుందన్నారు.మంత్రిగా ఎలాగైతే పనిచేశానో.. ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడుగా అంతకుమించి పనిచేస్తా అన్నారు.

## ఆర్మూర్ లో బిజెపి విజయం



**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పైడి రాకేష్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఆదివారం ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. పోటీ చేసిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఆర్ఎస్ జీవన్ రెడ్డికి 39,051 ఓట్లు, కాంగ్రెస్ వినయ్ రెడ్డికి 42,349 ఓట్లు వచ్చాయి. బీజేపీ రాకేష్ రెడ్డికి 71,651 ఓట్లు రాగా పైడి రాకేష్‌రెడ్డి 29,302 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆర్మూర్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ ప్రకటించారు, రాకేష్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.






# గెలుపొందిన అభ్యర్థులకు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాలు అందచేత

- ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణ
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో శాసన సభ ఎన్నికల సందర్బంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు గెలుపొందిన ఆయా నియోజక వర్గాల అభ్యర్థులకు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాలు ఆయా నియోజక వర్గాల ఆర్.ఓ లు అందచేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్ నగర్ నియోజక వర్గం నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్. పద్మావతి, సూర్యాపేట నుండి బి.ఆర్.ఎస్. అభ్యర్థిగా జి. జగదీశ్ రెడ్డి అలాగే తుంగతుర్తి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం. సామేలు గెలుపొందారని కలెక్టర్ తెలిపారు ఆయా నియోజక వర్గాల కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో సంబంధిత ఆర్.ఓ.లు గెలుపొందిన అభ్యర్థులకు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. జిల్లాలో కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.



## సంబరాలు చేసుకుంటున్న మఠంపల్లి గ్రామ ప్రజలు

**మఠంపల్లి _ విశాల భారతి:** హుజుర్నగర్ నియోజక వర్గంలో ఉత్తమ్ కుమార్ గెలుపుతో సంబరాలు చేసుకుంటున్న మఠంపల్లి గ్రామ ప్రజలు ఈ సందర్భంగా మఠంపల్లి మాజీ సర్పంచ్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ. ఉత్తమ్ కుమార్ గెలుపుతో చాలా సంతోషం వ్యక్తం చేసారు మరియు ఘనంగా సంబరాలు జరుపుకుంటున్నరు అని ఆయన అన్నారు. టపాసులతో రంగులతో ఘనంగా ఊరేగటం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషోర్ రెడ్డి , కర్నె వేంకటేశ్వర్లు మల్లికంటి బుచ్చయ్య మహేష్ గౌడ్ హనుమంత్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,గాదె నవీన్ రెడ్డి,దిలీప్ రెడ్డి,భాష్యం వీరబాబు, ఎంపీటీసీ ప్రభుదాస్, కొత్తపల్లి శౌరి, దగ్గుపాటి రత్నం, మత్తయి పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి దయాకర్ రావుపై యశస్విని రెడ్డి ఘన విజయం

**దేవరుప్పుల, విశాల భారతి:** బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుపై 47,131 మెజారిటీతో గెలుపొందిన యశస్విని రెడ్డి.పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ చరిత్రను తిరగరాసిన యశస్విని రెడ్డి.ఓటమెరుగని నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఈ సారి ఓటమి తప్పలేదు.ఎర్రబెల్లి అనుభవమంత లేని 26 సంవత్సరాల అమ్మాయి గెలుపు తెలంగాణ రాష్ట్రమంతా చర్చానీయాంశంగా మారింది.ఏడు సార్లు ఓటమి ఎరుగని నేతను ఓడించడం ఒక సంచలనంగా మారింది.కనీసం రాజకీయ అనుభవం లేని ఒక సామాన్య అమ్మాయి చేతిలో ఓటమి.ఎన్నికలకు నెల ముందు అభ్యర్థిత్వాన్ని పొంది ప్రజల మనసును గెలిచింది.రాజకీయ అనుభవం లేని చోట 40 సంవత్సరాల అనుభవం నిలవలేకపోయింది.



## యశస్విని రెడ్డి విజయంతో మల్లంపల్లిలో సంబరాలు

**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి విజయంతో మండలవ్యాప్తంగా కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. మండలంలోని మల్లంపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు యశస్విని రెడ్డి విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లంపల్లి సర్పంచ్ గిరగాని హేమలత కుమారస్వామి మాట్లాడుతూ.. యశస్విని రెడ్డి విజయం ప్రజల విజయం అని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాయమాటలు చెప్పి పాలకుర్తి ప్రజలను తీవ్రంగా మోసం చేశారని ఆరోపించారు. అందుకే పాలకుర్తి ప్రజలు ఆయనను ఓడించి యశస్విని రెడ్డికి పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి యాకయ్య, వార్డు మెంబర్లు తాళ్లపెల్లి యాకయ్య, దయ్యాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు వంగాల సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి దేవన్న, సీనియర్ నాయకులు అక్కిరెడ్డి శ్రీను, గర్వందుల వీరస్వామి, గిరగాని అజయ్, గర్వందుల విక్రమ్, తాళ్లపెల్లి పెద్ద యేసు, గంగారపు సాయిలు, తాళ్లపెల్లి ఆగయ్య, తాళ్లపల్లి సంపత్, వంగాల ఐలయ్య, తంగెళ్లపెల్లి సోమన్న, పుర్మ సోమయ్య, తాళ్లపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రునాయక్ గెలుపు కోసం పని చేసిన వారందరికీ ధన్యవాదాలు

**కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ నాయక్**



మహబూబాబాద్ విశాల భారతి: మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రంలో విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ డాక్టర్ రామచంద్రునాయక్ ఎన్నికల కోసం గత 20 రోజులుగా నియోజవర్గ వ్యాప్తంగా గెలుపే ధ్యేయంగా శ్రమించి నిబద్ధతతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు శ్రేయోభిలాషులకు మరియు చేతి గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు

## నాగారం ఘటనపై విచారణ అధికారిగా జేసీ నియామకం



**సూర్యాపేట, విశాలభారతి :** నవంబర్ 30న తుంగతుర్తినియోజకవర్గంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నాడు సమయంలో నాగారం మండల పరిధిలో పేరబోయినగూడెం చెందిన పలువురు కార్యకర్తలు రిజర్వులో ఉన్న ఈవీఎంలు తీసుకు వెళుతుండగా అడ్డగించి అధికారి పై వాహనంపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయమై అదే రోజున సంబంధిత ఘటనపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు విచారణకు ఆదేశించారు, ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికను అందజేయాలని విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఆదేశించారు. విచారణ జరుపుతున్నారని విచారణ పూర్తయిన తర్వాత ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.



## బాల్కొండ బీఆర్ఎస్ కైవసం

**ఎమ్మెల్యేగా వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపు**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజక వర్గం శాసనసభ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపొందారు. ఆయన గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తన సమీప ప్రత్యర్థిపై 4533 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డికి 70,417 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి 65,884 ఓట్లు వచ్చాయి. అయితే సమీప ప్రత్యర్థిపై 4533 ఓట్ల మెజారిటీతో గెలుపును బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి కైవసం చేసుకున్నారు. బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ 30250 ఓట్లతో మూడో స్థానంలో నిలువగా, నోటకు1162 ఓట్లు పోలయ్యాయి.

**బీఆర్ఎస్ నాయకుల సంబరాలు:**

నియోజకవర్గంలోని భీమ్‌గల్, వేల్పూర్, మోర్తాడ్, బాల్కొండ, కమ్మర్ పల్లి, మెండోర, ముప్కాల్, ఏర్గట్ల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి, డీజే పాటల సందడిలో నృత్యాలు చేస్తూ గ్రామాల్లోని ప్రధాన వీధుల నుంచి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.




## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాల భారతి:** రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి గెలుపొందారు. ఈ మేరకు మల్ రెడ్డి రంగా రెడ్డికి రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డి నియామకపత్రాన్ని అందజేసారు. ఈ సందర్బంగా మల్ రెడ్డి రంగా రెడ్డి మాట్లాడుతూ అవినీతికి ఇక్కడి ప్రజలకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలుపొందరన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధిష్టానం జిల్లా మంత్రి పదవి ఇస్తే ప్రజలకు మరింత సేవ చేసుకుంటానన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం కోసం కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు.

## మూడవ సారి దీవించిన ప్రజలకు ధన్యవాదాలు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**బాల్కొండ, విశాల భారతి:** తనపై విష ప్రచారం చేసిన విపక్షాలు తన మెజారిటీని తగ్గించగలిగాయే తప్ప ఓడించలేకపోయాయని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం హాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు మూడోసారి కూడా దీవించి అసెంబ్లీకి పంపుతున్న నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు. విపక్షాలు తనపై, తన కుటుంబంపై విష ప్రచారాలు చేసినా నమ్మకుండా ప్రజలు గెలపించారన్నారు. గంజాయి వ్యాపారం చేస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేసినా నాగరికత లేని మనుషులపై మాట్లాడటం ఇష్టం లేక ఊరుకున్నానన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండని సెంటిమెంటును ప్రయోగించినా ప్రజలు మాత్రం తనపైనే నమ్మకం ఉంచారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేస్తానన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు పోరాడుతానన్నారు. వారిచ్చిన ప్రతి హామీ నెరవేర్చేలా ప్రజల పక్షాన నిలబడతానన్నారు. కేసీఆర్ అమలు చేసిన అనేక రైతు,పేదల అనుకూల కార్యక్రమాలు కొనసాగించేలా నిత్యం ప్రజల పక్షాన్నే ఉంటామన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల విజయోత్సవ సంబరాలు

- రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిఫ్
- అక్రమాలను దౌర్జన్యాలను భూకబ్జాదారులను వెల్లగొట్టేందుకు ప్రజాతీర్పు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చింది

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు దిశగా విరుద్ధండడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హరిఫ్ ఆధ్వర్యంలో డబిల్ పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. పార్టీ విజయం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్ కేటీఆర్ పని అయిపోయిందని ప్రజలు వాళ్ల పరిపాలపై విరక్తి చెంది కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారని కెసిఆర్ కుటుంబం బిఆర్ఎస్ పార్టీ నాయకుల తెలంగాణ రాష్ట్ర ప్రజలపై చేసిన దౌర్జన్యాలు మా ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల అవినీతి చట్ట బయటికి తీసి వారికి సరైన శిక్షలు విధిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గా వీర్లపల్లి శంకర్ విజయ ఢంకా

- ఆరు గ్యారంటీ లను ఆదరించిన ప్రజానీకం
- హస్తం నేతల్లో ఆనందోత్సాహాలు
- కార్యకర్తల సంబరాలు

**కొందుర్గు,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో షాద్ నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సమీప ప్రత్యర్థి అయిన అంజయ్య యాదవ్ పై 8500 పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా కొందుర్గు పరిధిలోని అన్ని గ్రామాలలో హస్తం నేతలు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పతకాలు ప్రజలు ఆదరించి గెలుపుకు కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములు గౌడ్, రఘు గౌడ్,జి బి క్రిష్ణ,కావలి యాదయ్య, బోరిగ నరేందర్, బాలరాజ్,రామస్వామి,కృష్ణయ్య,శివశంకర్, జిల్లెళ్ళ ప్రవీణ్,మరియు సీనియర్ నాయకులు,ఎస్సీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం

**నల్లగొండ విశాలభారతి:**
నల్లగొండ జిల్లా నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా వేముల వీరేశం గెలుపొందారు. తన ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై 68 వేల 389 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రక్రియ అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి ధృవీకరణ పత్రం స్వీకరించడం జరిగింది. ఎమ్మెల్యే వేముల వీరేశం వెంట మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ పూజార్ల శంబయ్య,చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.